అమృతాంజనము
అన్ని నొప్పులకు
60 సంవత్సరములుగా పేరొందినది
AMRUTANJAN

ఆంధ్రపత్రిక

300547

కలకాలీ ఎస్. ఎస్. పేన్ వారి
"కర్పూరారిష్ట"
వాంతులతోగాని, వాంతులు లేకుండాగాని వుంటే అన్నిరకాల అతిసారాన్ని పరుగుపెడుతుంది. కలరాను వెంటనే అరికట్టుతుంది. ఒక సీసాను ఉంచుకొని, సురక్షితముగా ఉండండి.
కలకాలీ
ఎస్.ఎస్. పేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1.

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 101 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 11-7-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

జిల్లాబోర్డు ఉపాధ్యాయులకు ఇక బెడదలు ఉండవని ఆశ



'ఆంధ్ర-హైదరాబాదు' హిందీప్రచార సమ్మేళనంలో ప్రసంగిస్తున్న డా॥ రాజేంద్రప్రసాద్ -వారి ప్రక్కన డా॥ చిన్నారెడ్డి, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, డా॥ బూరుల రామకృష్ణరావు.

కృష్ణా మండలంలో జరిగిన తంతుపై విచారణానంతరం ముఖ్యమంత్రి ప్రకటన

బదిలీలసంఖ్య పెద్దదిగానేఉన్నట్లున్నదని ప్రత్యేకోద్యోగి ఒప్పుకోలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

కర్నూలు, జూలై 10: "జిల్లాబోర్డుల అజమాయిషీలోని ఉపాధ్యాయులలో ఎవరెవరు ఏ యే తాలూకాలలో శాశ్వతంగా పనిచేసేవారయినదీ నిర్ణయించమని కోరుతూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. కనుక ఇకముందు జిల్లాబోర్డుల అధీనంలోని పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు బదిలీల బెడదలు అంతగా రావని ఆశిస్తున్నాను" అని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

కిందటి రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల బదిలీలు జరగనందున ఈ యేడు బదిలీఅయిన ఉపాధ్యాయుల సంఖ్య చాలా ఎక్కువగా కనిపిస్తే కనిపించవచ్చునని, ఈ బదిలీల వ్యవహారమంతటినీ తామే స్వయంగా చూచామని కూడా కృష్ణాజిల్లాబోర్డు ప్రత్యేకాధికారి తెలియజేశారని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి ఇంకా ఇట్లా చెప్పారు: "తమను బదిలీ చేయవలసిందని కోరినందున సుమారు 167 మంది ఉపాధ్యాయులనూ, శిక్షణ పొందాడాపు 40 మంది ఉపాధ్యాయులనూ కృష్ణాజిల్లాబోర్డులో బదిలీచేశారని తెలిసింది.

"ఉపాధ్యాయ వృత్తి చేస్తున్న భార్యాభర్తలను ఒకే ఒక పోటీకి చేర్చడానికని మరి కొన్ని బదిలీలు జరిగినట్లు ప్రత్యేకాధికారి తెలియజేశారు.

"బదిలీల వ్యవహారమంతా స్వయంగా చూచానని కృష్ణాజిల్లాబోర్డు ప్రత్యేకాధికారి నాకు తెలియజేశారు. గత రెండు సంవత్సరాలలో జరిగి ఉండవలసిన బదిలీలన్నీ ఈ సంవత్సరమే జరిగినందువల్ల బదిలీ అయిన ఉపాధ్యాయుల సంఖ్య కొంచెం ఎక్కువగా కనిపిస్తే కనిపించి ఉండవచ్చని కూడా ఆయన తెలియచేశారు."

"ఏమైనా ఉపాధ్యాయులను శాశ్వతంగా తాలూకాలవారీగా కేటాయించమని కోరుతూ ఉత్తరువులు జారీ అయినవి. కనుక ఇక ముందు బదిలీలవల్ల ఉపాధ్యాయులకు పెద్ద చిక్కు లేమీ రావని అనుకుంటున్నాను."

నందమూరు పడవ ప్రమాదం

గవర్నరు సానుభూతి

బందరు, జూలై 9: నందమూరు నుంజులూరు గ్రామాలమధ్య మునుకుడు కాల్వలో పడవ మునిగి చనిపోయిన వారి కుటుంబాలకు, గవర్నరు శ్రీ త్రివేది సానుభూతి సందేశాన్ని కలెక్టరు ద్వారా పంపారు.

కలెక్టరు శ్రీ పి. వి. రత్నం, నిన్న ప్రమాదం జరిగిన చోటికి వెళ్ళి వచ్చారు. ఈ ప్రమాదంలో మొత్తం 21 మంది మరణించినట్లు లోగడ అధికార వార్తలవల్ల తెలియవచ్చినదికాని మరణించినవారు మొత్తం 18 మందేనని అధికార వర్గాల ద్వారా యిప్పుడు తెలుస్తున్నది.

తిలక్ విగ్రహావిష్కరణ

లండన్, జూలై 9: లండన్‌లోని "ఇండియా హౌస్"లో లోకమాన్య తిలక్ శిలావిగ్రహాన్ని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సోమవారంనాడు ఆవిష్కరిస్తారు.

ఎవరికి వారు ఆయుధాలను తగ్గించుకొని ఏమి ప్రయోజనం

విశ్వాసం భద్రతాభావం కలిగించటం ముఖ్యమని బుల్గానిన్‌కు ఈడెన్ లేఖ

లండన్, జూలై 9: ఏదేశానికి ఆదేశం ఆయుధాలను తగ్గించుకోవడం మంచిదే అయినా అంతర్జాతీయమైన విశ్వాసం, భద్రతాభావం పెరగడానికి అది దోహదకారి కాజాలదని బ్రిటిష్ ప్రధాని సర్ ఈడెన్ రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్‌కు ప్రత్యుత్తరం వ్రాశారు. శ్రీ బుల్గానిన్ గత మాసంలో సర్ ఈడెన్‌కు తాము ఆయుధాలను, సైన్యాలను తగ్గించుకుంటున్న విషయమై ఒక వుత్తరం వ్రాశారు.

బ్రిటిష్ ప్రధాని ఈ ఉత్తరం వ్రాయడంలో ఈ అట్లాంటిక్ మిత్రుల సందర్శన సంప్రదించారు. ఈ ఉత్తరం నేడు మాస్కోలో రష్యా అధినేతలకు అందజేశారు.

వీరి ఉత్తరం సారాంశం: మీరు మీ సైన్యాలను తగ్గించుకుంటున్నారని నేనిని సంతోషించాను. రెండో ప్రపంచ యుద్ధం అయినతర్వాత మేము ఇంతకన్నా ఎక్కువగానే సైన్యాలను తగ్గించుకున్నాము. ఏదేశానికి ఆదేశం ఇట్లాచేయడం ఒకవిధంగా మంచిదే. కాని ఇందువల్ల అంతర్జాతీయ మైత్రి విశ్వాసము, భద్రతాభావము ఏర్పడతాయని అనుకోను. అటువంటి విశ్వాసం ఏర్పడాలంటే అంతర్జాతీయ ఒప్పందం కుదిరి దానిద్వారా ఇదిఅంతా జరగాలి. ఆ ఒప్పందంలో పరస్పర సైనిక పరీక్షలకు, పరిశీలనలకు, తనిఖీలకు అవకాశం వుండాలి. జరిగిన 10 సంవత్సరాలలో పశ్చిమరాజ్యాలు ఇందుకోసం గట్టి ప్రయత్నాలు చేశాయి. ఇప్పుడు కూడా సమితి ఆధ్వర్యంలో ఈ కృషి జరగడం అవసరం. అందువల్ల మీ సూచనలను నేను పాటించలేకుండా వున్నాను. జర్మనీని ఈ సమస్యనించి విడదీయడం సమంజసం కాదు. ఆయుధాల తగ్గింపు, జర్మనీ ఏకీకరణం, సమస్యలను గూర్చి ఒకసారిగా ఆలోచనలు సాగాలి. అప్పుడే ఏమున్నా ఫలితం ఉంటుంది."

కావలిలో రైలు పెట్టెల బోల్తా

మెయిలు రైళ్ళకు అవరోధం

విజయవాడ, జూలై 10: గతరాత్రి కావలి స్టేషను ఆవరణలో జరిగిన సామాన్ల రైలు ప్రమాదం కారణంగా రైళ్ళ రాకపోకలకు అవరోధం ఏర్పడింది. తుపరాను నుంచి వచ్చే కలకత్తా మెయిలూ, కలకత్తా వెళ్ళే మెయిలూ కావలి స్టేషనుకు రెండువైపులా నిలిచిపోయినవి. ఈ అవరోధం కారణంగా రాకపోకలు అయిదారు గంటలు ఆలస్యమైంది.

కావలిస్టేషను ఆవరణలో గతరాత్రి సామాన్ల రైలులోని రెండుపెట్టెలు బోల్తాకొట్టినవి. మరి ఆరు పెట్టెలు పట్టాలు తప్పిపోయినవి. రైళ్ళ రాకపోకలకు ఏర్పడిన అవరోధం తొలగించడానికి విజయవాడ నుంచి ప్రత్యేక రైలొకటి బయలుదేరి వెళ్ళింది.

బలవంతమూ లేదు, ప్రతిఫలమూ లేదు

దేశాభివృద్ధి కృషికి తృతీయ రంగం

అహ్మదాబాదు, జూలై 10: తీవ్రంతా మైనచ్చి ఫలాపేక్ష రహితంగా పనిచేసి వారితో జాతీయ నిర్మాణ కార్యక్రమంలో తృతీయరంగాన్ని ఏర్పాటు చెయ్యాలని ప్రణాళికామంత్రి శ్రీ నందా పత్రికా విలేఖరులతో అన్నారు.

"వ్యాపారస్తుల రంగం లాభాల కోసం పనిచేస్తుంది. ప్రభుత్వరంగంలో బలవంతముంటుంది. ఈ రెండూ లేనప్పటికంటే కష్టసేవ ప్రధానంగా పనిచేసేవారితో ఈ మూడోరంగం ఏర్పడుతుందని ఆశిస్తున్నాను. ఇందుకు భారత్ సేవక సమాజం ముందులైనవి పని చెయ్యాలి కేస్తాయి" అన్నారు.

సింహళ భారతీయ సమస్యలపై త్వరలో చర్చలు

నెహ్రూను కలుసుకొననున్నట్లు బండారనాయకే ప్రకటన

బొంబాయి, జూలై 10: త్వరలోనే తాను భారతదేశం వచ్చి మిత్రుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను కలుసుకొని శ్రీలంక భారతీయులను గురించి, ఇంకా ఇతరమైన అనేక ముఖ్యసమస్యలనుగురించి చర్చించగలనుఅని శ్రీ లంక ప్రధాని శ్రీ బండారనాయకే పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ బండారు నాయకే లండన్ నుంచి కొలంబోకు పోతూ ఇక్కడ ఆగారు. తెల్లవారు ఝామున సుల్లా బయలుదేరి కొలంబోకు వెళ్ళారు.

తాను లండన్‌లో శ్రీ నెహ్రూతో అన్ని సమస్యలనుగురించీ మాట్లాడానని, తర్వాత మళ్లా కలుసుకుందామని ఇద్దరం అనుకున్నామని శ్రీ బండారు నాయకే తెలియజేశారు.

సైనికుల సమితిలో ప్రతినిధిని కల్పించడాన్ని గూర్చి ప్రశ్నించగా కామన్ వెల్త్‌లో చాలామంది 60 కోట్ల జనాభాకు ఆ వ్యవస్థలో ప్రాతినిధ్యం లేకపోవడం భావ్యంగా కన్పించడం లేదని అనుకుంటున్నారని, సైనికుల ప్రాతినిధ్యం లభించడం న్యాయం అని శ్రీ లంక ప్రధానమంత్రి అన్నారు.

తమదేశాన్ని ఎప్పుడు తాము ప్రజాధికార రాజ్యంగా ప్రకటించేది చెప్పలేమన్నారు. "మాకు ఇప్పుడు ఒక రాజ్యాంగం వుంది. దాన్ని అనేక విధాలుగా సవరించవలసి వుంది. ఆ సవరణలలో దీన్ని కూడా ఒక సవరణ క్రింద చెస్తాము. దీనికి 2/3 వంతులమంది పార్లమెంటు సభ్యులు ఆమోదించాలి. ఇది ఎప్పుడు జరుగుతుందో చెప్పలేను" అన్నారు.

"ఆసియా ప్రాంతీయ ఒడంబడికలంటున్నారు; దాని పంగతి ఏమిటో వివరించండి" అని విలేఖరులు అడిగారు. శ్రీ బండారునాయకే ఇలా అన్నారు: ఇటువంటి సమాధానం ఒకటి కుదరాలని, ఆగ్నేయ ఆసియా రాజ్యాలన్నీ ఒక వ్యవస్థగా ఏర్పడాలని, నేను ఎప్పుడూ అనుకుంటూనే వున్నాను. 1947 లో ఢిల్లీలో జరిగిన ఆసియా ప్రాంతీయమహాసభలో ఈ విషయమై కొన్ని మాటలు చేసివున్నాను. కొలంబో రాజ్యాలలోను, బాండుంగ్ రాజ్యాలలోను ఏకం విధమైన అభిప్రాయం వుండనే వుంది. అన్ని ఆసియా రాజ్యాలను కలుపుకొని ఒక వ్యవస్థను పెట్టుకోవడం కన్నా ఆగ్నేయ ఆసియా రాజ్యాలతో మాత్రమే అయితే అది కుదుమట్టంగా వుంటుందని, గట్టిగా పనిచేస్తుందని నా ఆశ. నేను ఊహిస్తున్న ఇది సైనిక మండలం కాదు. వ్యాపారం, సంస్కృతి, రాకపోకల సౌకర్యాలు మొదలైన విషయాలను గురించే ఇది పని చెయ్యాలి. అయితే హిందూ మహాసముద్రం వున్నదనుకోండి. అది సైనికంగా చాలా ప్రధానమైంది. అయినా నేను దీన్ని రక్షణమండలంగా వూహించడంలేదు."

ఇండోనేసియా వ్యవహారాన్ని గురించి ప్రశ్నించగా ఇరువర్గాలవారు మర్యాదగా వ్యవహరిస్తే అది సవ్యంగా పరిష్కారం అవుతుందని తాము భావిస్తున్నామని శ్రీ బండారునాయకే చెప్పారు.

శ్రీ లంకలో తమిళభాషా సంబంధమైన అల్లర్లను గూర్చి మాట్లాడుతూ, ఇప్పుడు ఇక భాషా సమస్య అంటూ లేదని, ఆ వ్యవహారం తేలిపోయిందని, అల్పసంఖ్యాకులకు నష్టం లేకుండా, కష్టం కల్గకుండా సింహళభాషను అధికారభాషగా రూపొందిస్తామని ఆయన వివరించారు.

న్యూయార్క్, జూలై 9: శ్రీ కృష్ణ మీనన్ న్యూయార్క్ చేరుకున్నారు. గురువారం నాడు ఆయుధ నివారణ సంఘం ముందు అణ్వస్త్రాల పరీక్షలను నిషేధించవలసిన అవసరంపై మాట్లాడుతారు.

మద్రాసు ప్రభుత్వ అభ్యర్థన

మద్రాసు, జూలై 9: ఆంధ్ర మద్రాసు సరిహద్దు వివాదాలను పరిష్కరించటానికి సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని నియమించాలని తిరిగి కోరుతూ మద్రాసుప్రభుత్వం భారత ప్రభుత్వానికి వ్రాయగలదని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఐర్లండ్ గ్రామంలో శ్రీ నెహ్రూ విశ్రాంతి

పిల్లలతో గోష్ఠి

డ్రంకోన్‌రాత్ (ఐర్లండు), జూలై 9: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ డ్రంకోన్‌రాత్ అనే గ్రామంలో ఉన్న ఆర్లర్ హోటలులో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇది 200 ఇళ్లువున్న గ్రామం. ఇవాళ హోటలు యజమానితోగూడా శ్రీ నెహ్రూ ఈ గ్రామాన్ని చూచి వచ్చారు.

శ్రీ నెహ్రూ చాలా ఉత్సాహంగా ఉన్నట్లు కన్పిస్తున్నారు. డబ్లిన్ నుంచి 40 మైళ్ల దూరంలోవున్న ఈ గ్రామానికి ప్రధానమంత్రి ఐర్లండు అధ్యక్షుని కారులో వచ్చారు. పోలీసు కారు కూడా ఒకటి వీరితో వచ్చింది. దారిలో ఈ రెండు కారులు పోటీ పెట్టుకున్నాయి. శ్రీ నెహ్రూ కారు ముందుగా ఆర్లర్ హోటలుకు చేరుకుంది. ఆ తర్వాత పోలీసు కారు వచ్చింది. శ్రీ నెహ్రూ నవ్వుతూ పోలీసులతో "మేము గెల్చాం" అన్నారు.

రేపు శ్రీ నెహ్రూ డబ్లిన్‌కు వస్తారు. ఐర్లండు విశ్వవిద్యాలయం ఇచ్చే "డాక్టర్ ఆఫ్ లాస్" గౌరవపట్టాన్ని పుచ్చుకుంటారు. ఆ తర్వాత కేంబర్స్ పిక్నిక్ వారి బాల చిత్రాలబోటీలో గెలుపొందిన పిల్లలను కలుసుకుంటారు. తర్వాత ఐర్లండులోవున్న భారతీయులను కలుస్తారు.

ఆదివారంనాడు లండన్‌కు బయలుదేరుతారు.

ఐర్లండులో భారతప్రభుత్వం ప్రత్యేక రాయబారి కార్యాలయాన్ని తెరుస్తుందని తెలుస్తున్నది. ఇప్పటికే భారతదేశం రాయబారి ప్రతినిధి ప్రభుత్వ కార్యదర్శి పూనూరు. ఇందుకోసం ఒక భవనాన్ని చూచాం అన్నారు. భారతప్రభుత్వం అద్దెకు తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఐర్లండు ఇంతవరకు తన ప్రతినిధిని భారతదేశానికి పంపలేదు. ఇందుకు ఆర్థికమైన చిక్కులు కారణం అని తెలుస్తున్నది. ఇక ఇప్పుడు ఒక ప్రతినిధిని వీరు పంపిస్తారట.

జర్మనీలో కార్యక్రమం

బాన్, జూలై 9: త్వరలో జర్మనీలో భారత రాయబారి శ్రీ ఏ. సి. ఎన్. నంబియార్ ప్రధానమంత్రి అడినోవర్‌ను కలుసుకుని ఇక్కడ శ్రీ నెహ్రూ కార్యక్రమాన్ని గూర్చి చర్చించారు.

శ్రీ నెహ్రూ ఇక్కడికి శుక్రవారం నాడు వస్తారు. మొంటిరోజాన వారిని వీరిని కలుసుకోవడంతో సరిపోతుంది. ఆ సాయంత్రం అడినోవర్‌తో శ్రీ నెహ్రూ విందు అరగిస్తారు.

శనివారంనాడు అడినోవర్-నెహ్రూ సమాలోచనలు ప్రారంభం అవుతాయి. ఆదివారంనాడు ఈ ఇద్దరూ ఓడలో రైనునదిమీద షికారుపోతారు. అప్పుడు గూడా ఈ మంతనాలు కొనసాగుతాయి.

"సరిహద్దుల వివాద పరిష్కారంలో ఆంధ్ర ప్రభుత్వం మాట తప్పలేదు"

పద్ధతి తేలాలని శ్రీ గోపాలరెడ్డి స్పష్టీకరణ

కర్నూలు, జూలై 10: "సరిహద్దుల సమస్యలను ఎటూ తేల్చకుండా ఉంచాలని మా ఉద్దేశ్యం గాదు. ఈ సమస్యల విషయంలో, దేశమంతటా అనుసరించదగిన మూల సూత్రాలేమిటో ముందు తేలాలని మా అభిప్రాయం. అంతేగాని మే మేమీ మాట తప్పలేదు" అని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి స్పష్టం చేశారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సరిహద్దుల సమస్యపై, ఆంధ్ర శాసన సభ యిదివరలో ఆమోదించిన తీర్మానాలనే పునరుద్ఘాటించారు.

ఈ సరిహద్దు సమస్యలన్నది, ఆంధ్ర మద్రాసు రాష్ట్రాలకు మాత్రమే గాదు ఇంకా మరికొన్ని రాష్ట్రాలకు కూడా ఉన్నవి. అందుకే దేశమంతటికీ వర్తించే ఒక పరిష్కారపద్ధతి నిర్ణయం కావాలని ఆంధ్ర ప్రభుత్వ అభిప్రాయం. ఆ అభిప్రాయాన్నే మద్రాసు ప్రభుత్వానికి తెలియజేశాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.

ఇదివరలో ఆంధ్ర శాసనసభా ఆమోదించిన తీర్మానంలో, మద్రాసు, మైసూరు, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలతో, ఆంధ్ర సరిహద్దుల నిర్ణయించుకోవడంలో గ్రామాన్ని ప్రాతిపదికంగా తీసుకొని, భౌగోళిక సంశ్లిష్టతను దృష్టిలో పెట్టుకొని పరస్పర సద్భావంతో సహకారంతో అవసరమైన మార్పులు చేసుకోవాలని, పరిష్కారంకాని అంశాలేవైనా ఉంటే, మధ్యవర్తిత్వానికి భారత ప్రభుత్వానికి వేదంచవచ్చునని సూచించింది.

ఆంధ్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తూ, శ్రీ గోపాలరెడ్డి యిలా చెప్పారు. "ఈ సమస్యను ప్రస్తుతానికి వాయిదా వేయాలని మా అభిమతం కాదు. సరిహద్దులకు సంబంధించిన తీర్మానాలలో, ఒక తీర్మానం ఏ విధంగా పరిష్కరిస్తామో, ఆ పరిష్కారపద్ధతి సూత్రాలు మిగతా సరిహద్దుల తీర్మానాల విషయంలోకూడా అనుసరించాలని మా అభిప్రాయం. మేము మాట తప్పలేదు. అన్ని సమస్యలను భారత ప్రభుత్వం నియమించే సరిహద్దుల సంఘము లేదా సంఘాలు తేల్చాలనే మా కోరిక. సరిహద్దులవివాదం పరిష్కారానికి, భారత ప్రభుత్వం కొన్ని సూత్రాలు నిర్ణయించిన యీ సూత్రాల ప్రకారం, మీ తీర్మానాలు తేల్చుకోండి అని అడిగితే, మద్రాసు ప్రభుత్వంతోనైనా గాని, సంప్రదింపులకు మేము సిద్ధమే".

హైదరాబాదుకు శ్రీ పుల్లారెడ్డి ప్రయాణం

కర్నూలు, జూలై 10: ఆంధ్ర, హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పంపిణీ కేటాయింపుల వ్యవహారం, ఉద్యోగులకూ, కార్యాలయాలకు వసతి భవనాల సంగతి హైదరాబాదు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావుతో మాట్లాడేందుకు ఆంధ్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి గత రాత్రి ఇక్కడినుంచి హైదరాబాదుకు బయలుదేరి వెళ్లారు.

త్వరలో ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు హైదరాబాదుకు వెళ్ళి అక్కడి యే ర్పాట్లవిషయం మాట్లాడుతారని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈజిప్టులో నూతన పక్షం

కైరో, జూలై 10: ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ జమాల్ అబ్దల్ నాసర్, "ఈజిప్షియన్ కేపనల్ యూనియన్" అనే పక్షాన్ని స్థాపిస్తారు. ఈజిప్టు విప్లవ ఆశయాల సాధనకు యీ పార్టీ నిర్మాణం జరుగుతున్నది.

భారత మెథడిస్టు పట గాయక బృందం అమెరికాలో పర్యటిస్తున్నారు.

మనోహ్లాదమైన చల్లదనం హాయిని కలిగించును

బెంగాల్ కెమికల్ వారి

గోల్డెన్ అమ్లా

తైలమూనె

దాని నాణ్యత, సువాసన సాటిలేనివి. పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది.

●

నేటినుండి వాడడం మొదలు పెట్టండి. పెద్ద సీసాలన్నిటి లోను దొరకును.

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాశీపూర్

ముద్రాసు స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్సు. ఆర్. ఎల్. గొందర్ & కంపెని, 59, బందరువీధి, ముద్రాసు.

ఆంధ్ర స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్సు. సత్యనారాయణ ఫార్మసీ, విజయనగరం & కుమ్మరివీధి, విజయవాడ-1

అంధ్రప్రభుత్వము

విద్యా, ధర్మాదాయముల శాఖ

ఉత్తరువు

G. O. Ms. No 625/22-8-56.

1951 సుదరాసు హిందూమత, ధర్మాదాయ సంస్థలచట్టము యొక్క పరరుతులు, సదరు చట్టము క్రిందచేసిన నిబంధనలు పల్చిసుగోదావరి జిల్లా, ఏలూరుతాలూకా పెదపాడు గ్రామములోని "జాస్తి సుబ్బయ్య సత్రము" అని వ్యవహరింపబడు ధర్మాదాయ సంస్థకు వర్తింపజేయదలచినట్లు, ముద్రాసు హిందూమతి ధర్మాదాయ సంస్థల చట్టముయొక్క 8-వ సెక్షన్ 1 వ సబ్ సెక్షన్ పరతుల క్రింద ప్రభుత్వపు 10-5-55 తేదీగల G. O. Ms. No. 910 విద్యా, ధర్మాదాయముల శాఖ ఉత్తరువులో ఒక ప్రకటన చేశారు. అట్లు పై పేర్కొన్న చట్టము, దాని క్రింద చేసిన నిబంధనలు సదరు ధర్మాదాయ సంస్థకు వర్తింపజేయు విషయములో సదరు ధర్మాదాయ సంస్థకు సంబంధించిన వారికేమైనను అభ్యంతరము కల్గితో, పైనిబంధనలు ఎందుకు వర్తింపజేయరాదో కారణములు తెలియజేయమని కోరారు. సత్యంగానే నిర్వహిస్తున్నామని ధర్మకర్తలు ఒక అక్షేపణ దరఖాస్తును పంపి, లోపాలను సవరించుటకు అవకాశం యివ్వవలసిందని ధర్మకర్తలు కోరారు. ఈ విషయంలో, కమీషనర్, హిందూమత, ధర్మాదాయ సంస్థల (పాలక) శాఖ, తోటా, రెవిన్యూబోర్డుతోనూ సంప్రదింపులు జరిపిన అనంతరం, ప్రభుత్వం ధర్మకర్తలు తెలిపిన అక్షేపణలు నిలవదగ్గవిగా లేవని భావించింది. ధర్మాదాయ సంస్థనుధర్మకర్తలక్రమంగా నిర్వహించటము లేదని ప్రభుత్వమువారు సంతృప్తి పొంది, ధర్మాదాయసంస్థ శ్రేయస్సు దృష్ట్యా, 1951 హిందూమతి, ధర్మాదాయ సంస్థల చట్టముయొక్క అన్ని పరతులు, దానిక్రిందచేసిన నిబంధనలు, సదరు ధర్మాదాయసంస్థకు వర్తింపజేయటం అవసరమని భావించారు, తదనుసారముగా 1951 హిందూమతి, ధర్మాదాయ సంస్థల చట్టముయొక్క అన్ని పరతులు, దానిక్రింద చేసిన అన్ని నిబంధనలు ధర్మాదాయ సంస్థకు వర్తింపజేయవలెనని ఆజ్ఞాపించుచున్నారు.

ఈఉత్తరువుకు జతచేసిన ప్రకటన ఆంధ్ర గెజెటులో ప్రచురించెదరు.

(గవర్నరు ఉత్తరువులో)

కె. సాంబశివరావు

ప్రభుత్వ ఉపకార్యదర్శి

నోటిఫికేషను

1951 మద్రాసు హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టము (మద్రాసు చట్టము XIX, 1951) సెక్షన్ 3 (1) క్రింద లభించిన అధికారములను పురస్కరించుకుని ఆంధ్ర గవర్నరు పైనపేర్కొనిన చట్టముయొక్క అన్ని పరతులు, ఆ చట్టముక్రింద చేసిన అన్ని నిబంధనలు పల్చిసుగోదావరి జిల్లా, ఏలూరుతాలూకా, పెదపాడుగ్రామములోని "జాస్తి సుబ్బయ్య సత్రము" అని వ్యవహరించే ధర్మాదాయ సంస్థకు వర్తింపజేయవలెనని ఇందుమూలంగా ఆదేశించుచున్నారు.

స్థాపితము: 1920 సం॥రం.

సమస్త చర్మవ్యాధులకు, తేలుపు మచ్చలు వగైరాలకు చికిత్సా నిపుణులు.

కట్లాను, సలహా ఉచితము.

రెడ్డి & కో, (రిజిస్టర్డు)

గోపాలపురం తూర్పు గోదావరి జిల్లా (తపా) తెలుగు.

ప్రార్థన

(సాయిభక్త కేశవయ్య)

కలియుగమున ముక్తిమార్గములు రెండు
పజ్జనగోష్ఠి, భజన. తీవ్రమగు సంకల్పము లేనిచో ఆధ్యాత్మికముగ నేదియు సిద్ధింపదు. సంకల్ప సిద్ధికి ప్రార్థనయే సాధనము.

భగవంతునియందు మన ఆత్మ లీనమగుట ప్రార్థన ఉద్దేశ్యము. ఆయన చేతిలోని కీలుబొమ్మలము మనము. మన అపమర్తతను తెలిసికొని అతనికి శరణాగతి యగుటయే ప్రార్థనకు అర్థము. భగవంతుడు సారథి. మనము రథములవంటి వారము. అతడు నడిపించినట్లు నడతుము. ఐహిక వాంఛలను కొనించి ప్రతిములు, పూజలు, ప్రార్థనము గానించుట వ్యాపారమువంటి దగును. ఇది అజ్ఞాన సంభవము.

నీలోగాని, నీ బలములగాని, సగుణముగాగాని, నిర్గుణముగాగాని భగవంతుడు సర్వత్రికలడనెడు దృఢనమ్మక మే భక్తి కొధారము. అధ్యాత్మిక జీవన మునకు భక్తియే పునాది. నిరంతరము సంశయాత్ములకుడైన జీవి నశించును. భక్తుడు మహావిపద్దశలను సైతము అవలీలగా తరించును.

భాగవతసేవ భక్తి ప్రధాన సాధనము. సేవాపరుని హృదయము భగవంతుని ఆలయము.

తిను హృద్భావములు ప్రార్థనలో ఏకాగ్రత కోండవలెను. శివనామ స్మరణచేయుచు చిత్తమెక్కడనో ఉంచిన పది జపము గాసేరదు. భగవత్సన్నిధిన సర్వపాపములు హరించును. భక్తునికి భయములేదు. గెల్పు నోటమి లేదు. ఉదయము, సాయంతనము ప్రార్థన ఫలుపవలెను. వాగాడంబరము లేక మౌనముతో చేయు సేవ మరీ మంచిది.

సవవాగరికులకు అన్నింటికి తార్కాణము కావలెను. ప్రయోగమున కందని దానిని జాగరకులు విశ్వసింపరు. ఈ తర్కమునకు భగవంతుడు చిక్కడు. నేనున్నానా, ఈశ్వరు డున్నాడు. ఆస్తికత బుద్ధియున్నవాడు ప్రార్థనమును నిరసింపడు. ప్రార్థనాఫలానికి అలసత లేదు. ఆత్మధైర్యము లేదు, అతనికి భక్తుడ, బలము ప్రార్థనఫలమనే కలుగును. ముందు మార్గమునుగూడ అదియే చూపగలదు.

రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, ముద్రాసు, హైద్రాబాద్, విలుపు సమసరించి రాశ!

(హైద్రాబాద్ కార్యక్రమంలో చూచునను గమనించండి)

కవిరాజ్ పండిత ఉద్గాడత్త శర్మ, వైద్య వాచస్పతి ప్రముఖ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కవి పెట్టిన వాడ ఇండియాలో వి ముఖ్య నగరాలకు ప్రతినెల విచ్చేసెను

* రాజమండ్రి *

ప్రతినెల 11-వ తేది, (ఉ॥7-30 నుండి సా॥ 4వరకు) శాంతి విలాస్, ఫోన్:22-A.

* విజయవాడ-2 *

ప్రతినెల 12 తేదీ, పెరికంపోటల్, సుమతి బిల్డింగ్, గాంధినగర్. ఫోన్ : 286

* గుంటూరు *

ప్రతినెల 18-వ తేదీ. ఉదయి శ్రీ కృష్ణ లిమిటెడ్, పేపర్ రోడ్డు ఫోన్ : 181.

* మదరాసు *

ప్రతినెల 14, 15 అంబాసిడర్ హోటల్: 151, మౌంట్ రోడ్, ఫోన్ : 86923.

హైద్రాబాదు

ప్రతినెల 29 తేది తాజ్‌మహల్ హోటల్. కింగ్ కోఠీరోడ్, ఫోన్: 5591.

సంప్రదింపు వేళలు: ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన సలహా పొందుడు. వేళలుతప్పకుండుటకునిమానంలో పెట్టుడుడు.

"నవరత్న కల్ప" వాడండి.

వ్రణాలు, మాడిక్యాలు, ముత్యాలు, వగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులువగైరా కొమ్మిది విలువగలరత్నాలు కలసినవి.

నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, బోదకాలు, భగందరము, బొల్లి, నాడీవ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం దీర్ఘవ్యాధులు నూత్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది.

ఉచిత లిటరేచరుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City. (India)
Grams: "Navratna"

నోటీసు

బెజవాడ రైల్వేస్టేషన్‌నుండి 1నుండి 1½ మైళ్లు దూరములో సెలకు రు. 85లు అద్దెకు మించని శాశ్వత "రైల్వేసిబ్బందికి, కొవలెను. ఉన్నస్థలం, లభించే సదుపాయాల వివరాలను పేర్కొంటూ క్రింద సంతకం చేసిన వారికి, 28-7-1956 సోమవారం దాటకుండా తెలియజేయాలని కోరుతున్నాము. వాటిని తిరిగి చేసి, ఆమోదయోగ్యంగా ఉంటేఒక ఏడాదికియజమానితో అగ్రిమెంటు చేసుకొని తీసుకొనబడును.

2. ఉత్తరాలు డివిజనల్ సూపరింటెండెంటు (Personnel) పేర "నివాసవసతి" అని కవరుమీద పేర్కొని వ్రాయాలని కోరుతున్నాము.

ఎం. ఎస్. మూర్తి, డివిజనల్ సూపరింటెండెంటు. దక్షిణ రైల్వే, బెజవాడ.

అంబర్ చరఖా శిక్షణ లో పాలు

శ్రీ అక్కల కోటయ్య

ఎక్కువవుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు అంబరు చరఖా ఒక ముఖ్యసాధనము కొగలదని ఆశిస్తున్నారు. ప్రజలుకూడా అంబరు చరఖా శిక్షణ పొందుటకు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. భారతి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వస్త్ర పరిశ్రమ విధానంలో 1961 నాటికి దేశానికి అదనంగా కావలసిన 170 కోట్ల గజాల వస్త్రంలో 30 కోట్ల గజాలకు అంబరు చరఖా నూలు ఉత్పత్తి కావలసి వున్నదని చెప్పారు. ప్రస్తుతం అంబర్ చర్కా పరిశ్రమ నిమిత్తం రు. 75 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు కూడా భారతి ప్రభుత్వం ప్రకటించింది. ఈ పరిస్థితులలో అంబరు చరఖా శిక్షణాలయాలు ఎట్లు నడుస్తున్నవో, వీనిలో జరుగవలసిన మార్పు లేమిటో మనం ఆలోచించవలసి వున్నది.

అంబరు చరఖా శిక్షణకు పైలట్ స్కీము 1956 జనవరిలో దేశం అంతటా 100 కేంద్రాలలో ప్రారంభిమైంది. ఆంధ్రలో 12 పరిశ్రమ కేంద్రాలు స్థాపించారు. ప్రతి కేంద్రానికీ కావలసినవారికంటే 3, 4, రెట్లు అదనంగా శిక్షణకోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. శిక్షణకాలం 8 నెలలు ప్రభుత్వం ఇచ్చే ఉచిత వేతనం శిక్షణకాలంలో మొత్తం రు. 80-0-0 లు; మొదటి నెలలో రోజు 1-కి 8 అణాలు, 2వ నెలలో రోజుకు 0-6-0 లు, 3 వ నెలలో రోజుకు 0-4-0 లుగా ఉచిత వేతనాన్ని విభజించారు. ఈ విధానం పడకు వారికి కూడా చాలా అనుకూలంగానే వుండి ఉత్సాహంతో పనిచేసేవారు. శిక్షణకాలం పూర్తి అయ్యేటప్పటికి, 8 గంటలు పనిచేస్తే సెగ్గుగా చేసే వారికి రు. 1-0-0 ఒక రూపాయి లభిస్తుందనే ఆశ కల్గింది. 8 గంటలకాలం అంబరు చరఖాపై పనిచేయటం అంటే అంతి తేలికయిన విషయం కాదు. కరీరానికి బాగా కష్టం కలిగిన తర్వాతి ఇతర పనులు చేసుకొనుటకు శక్తి వుండదనికూడా శిక్షణ పొందేవారు చెప్పుతున్నారు. చరఖాలుగాని చేలకులు కాని, దుదాయిలోడియాలు కాని ఇంకా సులభంగా త్రిప్పటానికి బాల్ బారింగ్ లు వేస్తే బాగుంటుందేమోనని కూడా తోచింది. అంబరు చరఖాను గూర్చి చాలా పరిశోధనలు జరుగుతున్నవని పత్రికలకడం, యేకులు చేసుకోవడం, ఇంకా వేగంగా జరిగేటట్లు నూలు చరఖాకు మరికొన్ని దుర్లు పెంచేటట్లునూ ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. ఇవి పనివారలలో యింకా యెక్కువ ఉత్సాహాన్ని, ఆసక్తిని కలిగించాయి. శిక్షణకాలం 8 మాసములు అయినప్పటికి పని కొత్త కావడంవల్లను, మధ్య వచ్చిన సెలవలవల్లనును, ఇంకా ఇతర కారణాలవల్లను, నికరంగా 2 మాసములు మాత్రమే శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పవచ్చు. శిక్షణకాలంలో బాగా పడికినవారికి బహుమతులు కూడా ఇచ్చారు. శిక్షణకాలం పూర్తి అయిన తర్వాత శిక్షణ పొందిన వారికి ప్రతి వారికి ఒక్కొక్క రాట్నం ఇస్తారని రాట్నం ఖరీదు (సెట్టు) రు. 74-0-0 లు. అయినప్పటికి సగం ఖరీదు (అంటే రు. 37-0-0 లకే) ఇచ్చి 12 వాయిదాలమీద ఆ డబ్బు పడికేవారి నుంచి వసూలు చేస్తారనీ ఆ రోజులలో శిక్షణాలయములకు వచ్చిన అధికారులు స్వయంగా చెప్పారు. మొదటి జట్టు శిక్షణ పూర్తిఅయింది. రెండవ జట్టుకు ఏప్రిల్‌లో తిరిగి శిక్షణ ప్రారంభం అయింది. ఉత్సాహంతో శిక్షణాలయములను విడిచిపెట్టిన మొదటి జట్టువారు అధికారులు చెప్పినట్లు తమకు తక్కువ ఖరీదుకు రాట్నములు ఇస్తారని కొందరు, ఇంకా కొంతకాలం ఉచిత వేతనం లేకుండానయినా శిక్షణ తీసుకొని నైపుణ్యాన్ని సంపాయించి ఎక్కువ నూలును పడకోవలని మరి కొందరు-ఆశలు పెట్టుకున్నారు. మొదటి జటుకు శిక్షణయిచ్చేకాలంలో కొన్నిచోట పడకు వారికి పత్తి మంచిది సప్లయి చేయలేదని పరికరాలు కూడా తిరుగూ చెడుతూ వుండటం మరమ్మత్తులు చేయవలసి వస్తూవుండేదని అధికారులు కూడా అంగీకరించారు. కాని రెండవజట్టు శిక్షణ ప్రారంభం చేసేటప్పుడు శిక్షణ పొందిన మొదటి జట్టు సంగతి-యేమిటి అనేవిషయాన్ని బోర్డు వారు వదలి పెట్టారు. ఇక శిక్షణపొందే రెండవజట్టుకు శిక్షణ కాలపరిమితి 2 నెలలకు తగ్గించారు. ఉచిత వేతనం కూడా రు 15-0-0లకు తగ్గించారు. మొదటి నుంచి చివరకు రోజుకు జాలుఅణాలు మాత్రమేఉచిత వేతనం ఇస్తామన్నారు. ఇందువల్ల శిక్షణపొందువారిలో వుత్సాహం తగ్గిపోయింది. శిక్షణ ప్రారంభించిన తర్వాత నూరు 15 రోజులకు గాని తయారుచేసిన చిలపలు సాధారణంగా పనికిరావు. అందువల్ల శిక్షణ ప్రారంభంలో 15 రోజుల వరకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత వేతనం రు. 0-4-0లు మీద ఆధారపడ వలసి వుంటుంది. రోజూ, పొవలాలో అర్థకో కూలి, వాలి చేసుకొని బ్రతికే పేద స్త్రీలు, దూరప్రాంతముల నుండి ఇందూ వాకిళ్ళో బదిలివచ్చి, రోజు 1కి 0-4-0 లతో గడపటం అంటే చాలా కష్టం, అందువల్లనే జనవరిలో శిక్షణ పొందుటకు వచ్చినంత ఉత్సాహంతో ఏప్రిల్‌లో శిక్షణపొందుటకు ప్రజలు ముందుకు రాలేదు. అందులోను చదువు సంధ్యలు లేని పాటకపు స్త్రీలకు ఈ వుచిత వేతనం తగ్గింపును గూర్చి నచ్చజెప్పటం పరిశ్రమాలయముల వారికి చాలా కష్టమే అయింది. చేరిన వారు కూడా యేప్రిల్ నెల మండు టెండల్లో పరిశ్రమాలయములకు సరిగా రాక శిక్షణ బాగుపారి సంఖ్య క్షీణించింది.

శిక్షణాలయం పదిలి పెట్టగానే, అంబరుచరఖాతో పని సాగించుకొని జీవనం చేద్దామనుకొన్న మొదటి జట్టు వారికి రాట్నములు ఇవ్వనందున వారు నిరుత్సాహపడి మళ్లి యెపరిగతి వారు మాచుకోవలసి వచ్చినది. యే ప్రిల్ నుంచి ప్రారంభించిన శిక్షణ తిరగతులకు యెక్కువమంది వచ్చినా, రాక పోయినా, యెలాగో 2 నెలలు గడపి తిరిగి జులైలో 3వ జట్టుకు శిక్షణ ప్రారంభం అవుతున్నది. అయితే ఈదఫా శిక్షణాలయములలో పడికిన చిలపకులలోగా యిస్తున్న మజూరి రెండణాలను తగ్గించి ఒక అణా ఆరుపైసలు చేశారు. ఈదఫా శిక్షణ కాలంలో శిక్షణ పొందువారికి ఇచ్చే ఉచిత వేతనం 2 నెలలకు రు 20 లు అని సర్క్యులర్ లో వున్నా ఉచిత వేతనం లేకుండానే శిక్షణ పొందవలసిందని ఆవిధంగా తిమకు ఆజ్ఞలు వచ్చాయని ఇన్‌స్పెక్టరు చెబుతూ వున్నారు. ఇందువల్ల శిక్షణ పొందేవారిసంఖ్య మరీ తగ్గిపోవచ్చు, మొదటి రాట్నములు పగళ ఖరీదుకే ఇస్తామన్నారు కాని ఇప్పుడిట్లా కాదని మొత్తం ఖరీదుకే లభ్యమవుతవని అప్పట్లా సెట్టు ఖరీదు రు. 74-0-0లు అని చెప్పేవారు కాని యిప్పుడు సెట్టు ఖరీదు రు. 120 0-0 లు అని కూడా చెప్పతున్నారు. కరి 6 మాసములనుంచి జరుగుతున్న పరిశోధనల ఫలితి మేమో కూడా ఇంతవరకు తెలియలేదు. సాధారణంగా పరిశ్రమాలయములలో మరికొలోపంకూడా వున్నట్లు కనిపిస్తున్నది. పనిముట్ల విషయంలో కాని, ఇతర విషయములలో గాని అడిగినదానికి వెంటనే జవాబు వస్తున్నట్లు కనిపించదు. శిక్షణ పొందు వారికి ఇవ్వవలసిన డబ్బు సకాలంలో కొన్నిచోట్ల ముట్టడం లేదు. చెడిపోయిన పనిముట్లబాగులు పనిముట్లు సకాలంలో రావడంలేదు. ఇదంతా చూస్తే క్రమాభివృద్ధిని పొందే దేశంలో అంబరు చర్కా పరిశ్రమ విస్తరిస్తుందనుకొన్న వారికి కొంత నిరాశ కలుగక తప్పదు. మిల్లులలో పనిమ్మలు జరగడంవల్లనో, మరి కొన్నితరాలవల్లనో ఉత్పత్తి పంటుపడినా, సహిస్తారేమోగాని, కేంద్ర పరిశ్రమలమంత్రి అంబరు చరఖా నూలుఉత్పత్తి పథకంలో యేమాత్రం లోపంజరిగినా సహించేటట్లు లేరు. అందుకే ఇటీవల వారు అంబరు చరఖానూలుతో తయారుకావలసిన 80 కోట్ల గజాల బట్టమగూర్చి మాట్లాడుతు అనుకున్నట్లు జరక్కపోతే, దేశంలో వస్త్రములకొరత యేర్పడ వచ్చునని కూడాఅన్నారు. నూలుఉత్పత్తినియంత్రించే కార్యక్రమం కూడా కొంత కుంటుపడుతున్నది. అంబరు చరఖా నూలు మామూలు ఖద్దరునూలువలె కాక మిల్లునూలులో సమానమయిన పురి, పాపు వుండగలదనికూడా అనుకొన్నారు కాని సరియైన పత్తి కొన్నిచోట్లకు సరఫరా కానందువలను, పనివారిలో వున్న లోటుపాట్లవల్లనూ నూలు ఇంకా బాగా సాఫీగా రావడంలేదు. ఈ విషయంలో చేనేత పారిశ్రామికులు కూడా తమ కర్తవ్యాన్ని విస్మరించుతున్నారని చెప్పక తప్పదు. నూలు విషయంలో చేనేత పరిశ్రమకు ప్రస్తుతమున్న ఇబ్బంది తొలగి నూలు వుత్పత్తి అందుబాటులో వుండాలని చాలకాలంనుండి చేనేత వారు కోరుతున్నారు. ఇట్టి పరిస్థితుల్లో అంబరు చరఖానూలును బట్టగాతయారుచేయటకు కొందరు చేనేతవారు పనుకొడటం విచారకరం. ప్రస్తుతం నూలులోకొన్ని లోపాలు వున్నప్పటికి క్రమంగా అంబర్ చరఖానూలు మిల్లు నూలుతో సరితూగగలదని పరిశోధకులు చెపుతున్నారు. ఇందుకు అవసరమయిన కృషి కూడా వెంటనే జరగాలి.

అంబర్ చరఖా పరిశ్రమ విషయంలో ఇప్పటి వరకు ప్రజలలోవున్న ఉత్సాహాన్ని తగ్గకుండా చేయాలంటేనూ ప్రభుత్వం, జాతీయ సాయకులు ఆశించినట్లుగా నిరుద్యోగ నిర్మూలనకు అంబరు చరఖా ఒక ముఖ్యసాధనకావాలంటేనూ, ఇంతవరకూ శిక్షణాలయం విషయంలో జరుగుతున్న అవకతవకలు సర్దుబాటు కాక సాధారణంగా అంబరుచరఖా శిక్షణ పొందుతున్నవారిలో 100కి 90 మంది స్త్రీలే అయి వున్నారు. వుండవలసిన వారుకూడా స్త్రీలే. ఎప్పటికప్పుడు బోర్డువారిచ్చే ఉచిత వేతనాల విషయంలోనూ చిలపలకు మజూరీల విషయంలోనూ రాట్నం ఖరీదు విషయంలోను వస్తున్న మార్పులవలన ప్రజలలో ఆసక్తి తగ్గిపోతుంది. ఇప్పటికే కొంత తగ్గిందికూడా. కేవలం మగవారిమీదనే కాక ఆడవారిమీద కూడా ఆధారపడి జీవించే కుటుంబాలసేకం వున్నాయి. అలాంటి వారికి రోజుకు రు 1-0-0 అయినా మజూరి గిట్టకపోతే, ఇప్పటి ధరలనుబట్టి జీవనం ఎట్లాగడుస్తుంది? అందువలన కష్టమోనష్టమో భరించి అయినా చిలపకు 0-2-0 రెండణాల మజూరికి తగ్గకుండా వుంచటం అవసరం. శిక్షణపొందిన వారిని గాలిలో దీపమువలె వదిలి వేయక మొదటజెప్పిన ఖరీదు ప్రకారం సగం సెటుకు వెంటనే రాట్నములు సప్లయి చేసి వాయిదా ప్రకారం వసూలుచేయాలం. ఈ విధంగా అంబర్ చరఖా ఇంటింటికి వ్యాపించేట్లు చెయ్యాలి అఖిల భారతి గ్రామోద్యోగ సంఘం వారు ప్రభుత్వం వారూ ఈ సూచనలను పరిశీలించి అంబరుచరఖా పరిశ్రమాభివృద్ధికి అవసరమయిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

స్టాలిన్ నింద రష్యా సొంత సమస్య

ఫ్రాంకో బావం

బిల్ బెల్టర్ (బర్లినియా) జూలై 10: రష్యా పటిష్టం కావడానికి అవసరమైన కొలమాన పరిపీకులను సమకూర్చుకునే ఉద్దేశంతో, సోవియట్ నాయకులు, సౌలిక్ విధానాలను దుయ్యబడుతూ ప్రపంచదృష్టిని మరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని స్పెయిన్ నియంత జనరల్ ఫ్రాంకో అన్నారు.

పోలండులో మంత్రుల బర్తరఫ్

వార్సా, జూలై 8: పోలండులో ఇద్దరు మంత్రులను అధికారంలోంచి తొలగించినట్లు నేడు వార్సాలో ప్రకటించారు.

ఇంజనీరింగుశాఖ మంత్రి ఫిడెల్ స్కీని, మోటార్ల మంత్రి తోకర స్కీని బర్తరఫ్ చేశారు. ఈ రెండు శాఖలను ఒక్కటిగాచేసి, ఆ శాఖను జాస్టర్ అనే ఆయనకు అప్పగించారు.

భగ్గేశ్వరం చేనేత సహకార సంఘం

భగ్గేశ్వరం, జూలై 9: భగ్గేశ్వరం శ్రీ కోటి లింగేశ్వర చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 6వ తేదీన శ్రీ ఎస్. కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సుమారు 200 మంది సభ్యులు సమావేశానికి వచ్చారు. శ్రీ తాళ్లకోటి వీరయ్య ప్రసంగించిన తరువాత సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. నారాయణరావు వ్యయవ్యయాల నివేదికను చదివారు.

మరమగ్గాల సమోదు పద్ధతివల్ల చేనేత పరిశ్రమకు ప్రమాదం ఉన్నదికనుక ఆ అలోచన విరమించమని భారతి ప్రభుత్వాని అభ్యర్థించుతూ ఒక తీర్మానం చేశారు. ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు:- శ్రీ ఎస్. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు:- శ్రీ తాళ్ళకోటి మల్లయ్య; డైరెక్టర్లు: శ్రీయుతులు తాళ్లి సోమలింగం, శిద్దాని రామలింగం, తాళ్లి సుబ్బరాయుడు, పమతం వీర కోటబసవయ్య, శిద్దాని కోటివీరభద్రయ్యగారలు, శ్రీ వారాయణరావు వందన సమర్పణ చేశారు.

డా॥ కె. వి. స్వామి

మద్రాసు, జూలై 9: భారతి వైద్యమండలి మద్రాసుశాఖ ఉపాధ్యక్షుడు, డిప్యుటీ మేయరు, డా॥ కె. వి. స్వామి ఆంధ్రరాష్ట్ర వైద్యమండలి ఎన్నికలకు అధ్యక్షుడిగా తిమ దరఖాస్తును దాఖలు చేశారు.

కర్నూలు, జూలై 9: ఆంధ్ర మెటికిక్ కంపెనీ లిమిటెడ్ (బందరు)యజమానులకు పనివారికి మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని నిర్ణయపట్టంలోని పారిశ్రామిక వ్యాయపాదన పరిష్కారానికి ఆంధ్ర ప్రభుత్వం నివేదించింది. ఈ కంపెనీ పనిలో నుంచి ఒక ఉద్యోగిని తొలగించింది.

సారా నేరాలకు శిక్షలు

బందరు, జూలై 8: బందరు స్పెషల్ సెకండుక్লాసు సబ్ మేజస్ట్రేటు ప్రభాకరరావు సారానేరాలలో యీ కిసుపవిధంగా శిక్షలు విధించారు.

సారా పుంచుకున్నందుకు టి. నాగేశ్వరమ్మకు కఠినఖైదు 2 మాసములు, పి. రాఘవమ్మకు 2 మాసములు, జి. కోటేశ్వరరావుకు 6 వారములు, యం. నాగేశ్వరరావుకు 1 మాసము, బి. కంకమ్మ 6 వారాలు, జి. వెంకటరత్నం జుల్మానా రూ 60/, యం. వెంకటాద్రి జుల్మానా రూ 40/, పి, సుబ్బారావు రూ 40/, కె. సీతారామయ్య రూ 40/, జి. వనమూలు బట్టీలు స్వాధీనపు ఖైదు 8 మాసములు.

త్రాగినందుకు ఆర్. వెంకటేశ్వర్లు ఖైదు 1 మాసము, ఆర్. సూరయ్య 1 మాసము, గుంజా గుర్నాథం 1 మాసము.

పంచాయతీ ఎన్నికలు

తోటపల్లి గూడూరు

ఈ పంచాయతీ (నెల్లూరుతాలూకా) అధ్యక్షులుగా, శ్రీ వంగల్లు కోదండ రామిరెడ్డి (కాసన సభ సభ్యుడు) ని ఎన్నుకొన్నారు.

ఇడియేపల్లి

ఈ పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ పామూరు వేణుగోపాల రెడ్డిని ఎన్నుకొన్నారు.

నర్వేపల్లి

ఈ పంచాయతీ (శివారు తిక్కవరపుపాడు)కు అధ్యక్షులుగా వంకాయల పాటి శంకరయ్యనాయుడిని ఎన్నుకొన్నారు.

కొట్టక్కి

ఈ గ్రామ పంచాయతీకి అధ్యక్షులుగా శ్రీ అప్పికొండసత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఘరానా దొంగతనం

సొమ్ముతో కూడా నిందితుని అరెస్టు

కాళహస్తి, జూలై 8: గురువునని చెప్పి పల్లంగ్రామంలో ఒకరి ఇంటో చేరి ఒక సెట్ నోజులు అత్యాంపొందారు. 8 వేలు అపహరించడానికి ప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు సొమ్ముతో సహా అరెస్టు చేశారు.

"మీ గురువు" అని చెప్పి ఈ వ్యక్తి ఒక అసామి ఇంటికి వెళ్లాడట. నిజమే నేమోననుకుని గృహస్థు ఆ వ్యక్తిని ఇంటో పెట్టుకుని సెలగోజులు ఆత్మార్పించాడట. ఒకనాటిరాత్రి బంగారు నగలు, రొక్కం మొత్తం రు 8 వేల దాకా అపహరించి, ఊరి చెరువులోని బండకింది దాచిపెట్టి వచ్చి "ఘరానా దొంగ" ఏమీ ఎరుగనట్టు నిద్రపోయాడట. వెల్లిపోతున్నానని మరు నాడు బయలుదేరి చెరువు దగ్గరికి వెళ్ళి బండ కింది "మూటను" తీస్తుండగా కనిపెట్టి అరెస్టు చేశారు.

గ్రీస్‌లో భూకంపం

50 మంది మృతి

ఏథెన్స్, జూలై 9: ఏజియన్ సముద్రంలోని సాంతరిన్ ద్వీపంలో నిన్న తీవ్ర భూకంపం సంభవించింది. ఇది సమయంలో ఒక అగ్నిపర్వతంగూడా బద్దలైంది. ఈ రెండు ప్రళయాలలో కనీసం 50 మంది మరణించి ఉంటారని అందజా వేశారు. సుమారు 80 వంతులు యిండ్లు నాశనమయినాయి. గ్రీక్ నౌకా కైదుమనికదళాలను యీ ద్వీపవాసుల సహాయానికి ఉంచారు.

భూకంపం సంభవించిన కొంతసేపటికి, ఉవ్వెత్తు విజృంభించిన సముద్రపు అలలు సాంటూరిన్, ఆస్తి పలయా, అతిపరాస్ ద్వీప సముదాయాన్ని ముంచి వేసినట్లైయి. క్రీట్ ఉత్తర కోస్తాగూడా దెబ్బ తిన్నది.

మూడుపథారంవరకూ ఉచితవిద్య

ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి

కాపట్ల, జూలై 8: మూడవపథారం తరగతి వరకూ బాల బాలిక లందరికీ ఉచిత విద్యాబోధన సౌకర్యం కలిపించమనీ, అభివృద్ధి కరమైన భూమి సంస్కరణలు అనులు జరిపించమనీ ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 8 వ తేదీన జరిగిన నెల్లూరుజిల్లా పంచాయతీ సమితుల ప్రజాసోషలిస్టుపార్టీ తీర్మానించింది. సమావేశానికి శ్రీ చెరుపు సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

పార్టీలో నిమిత్తం లేకుండా పట్టణం అభివృద్ధికి కృషిచేసే పురపాలక సంఘాన్ని ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నించాలని నిర్ణయిస్తూ మరొక తీర్మానం చేశారు.

ప్రధానుల సమావేశంపై మాస్కో వ్యాఖ్య

లండన్, జూలై 9: లండన్‌లో జరిగిన కామన్ వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలను గురించి ఎటువంటి నిర్ణయాలకు రాలేకపోయిందని మాస్కో రేడియో ప్రసారంచేసింది.

ఇందుకు కారణం ఈ సమస్యలపై ఇందులో ఒకజేరానికి ఒక జేరానికి ఏకాభిప్రాయం లేకపోవడమేనని గూడా ఈ రేడియో వ్యాఖ్యానించింది.

కామన్ వెల్త్ ప్రధానుల ప్రకటనలో ఇతరదేశాలతో సర్దుకొన్ని గూర్చి అమెరికా ఆంక్షలను గూర్చి ఏమీ లేకపోయినా, ఈ ప్రకటన అర్థం అంతా ఆ ఆంక్షలకు విరుద్ధంగానే వున్నదని, సైన్యాలను తగ్గించుకోవడాన్ని గూర్చి ఇందులో ఏమీలేదని ఈ ప్రసారంలో చెప్పారు.

చలాచోట్ల వర్షాలు

మద్రాసు,



సూర్యకిరణాలశక్తితో పని చేసే రేడియో-రేడియో పెట్టు, దానిని పెట్టే పంచి—అమెరికాలో దీని అమ్మకం అప్పుడే ప్రారంభమయింది.

గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల విద్యార్థినుల వసతిగృహానికి శ్రీ కొత్త రఘురామయ్య శంకుస్థాపనం చేశారు. శ్రీమతి భగవాన్‌దాసు అధ్యక్షతవహించారు. మాదిరెడ్డి కళాశాల ప్రధాన ధ్యాపకులు చాలా పాలన.



కాకినాడ సహకార కేంద్ర బ్యాంకు సభ్యులతో శ్రీ కళా వెంకటరావు.

పర్షియా రాజు శ్రీ రజాపహ్లవి జూన్ 26 న రష్యా అధ్యక్షులు శ్రీ క్లిమెంటీ వొరోషిలోవ్‌ను సందర్శించారు.

ఎన్నికలకు కాంగ్రెసు సన్నాహాలు

ఆంధ్ర అభ్యర్థుల నిర్ణాయక సంఘం

న్యూఢిల్లీ, జూలై 10: రాష్ట్రాలలో అభ్యర్థుల నిర్ణయం నిమిత్తం పర్యటించేందుకు కాంగ్రెస్ ఎన్నికల సంఘం తిరుపతి హైదరాబాదు, ఆంధ్ర రాష్ట్రాలకు శ్రీ టి. ఆర్. శివగిరికర్, శ్రీ సురేంద్రమోహన్ ఘోష్, శ్రీ పి. సుందరయ్యలను ప్రతినిధులుగా నియమించబడినారు.

ఇతర రాష్ట్రాలకు పంపుతున్న ప్రతినిధులలో శ్రీ మొరార్జీ దేశాయ్, డా॥ బి. రాయ్, పండితపంత్, శ్రీ కామరాజ్ నాడార్ లాంటివారు ఉన్నారు. పండిత పంత్ ఉత్తరప్రదేశ్‌కు, మొరార్జీ దేశాయ్ బీహారుకు, డా॥ బి. రాయ్ ఉడ్కాశ్‌కు, శ్రీ జగ్జీవన్ మహారాష్ట్రకు, శ్రీ కామరాజ్ నాడార్ గుజరాత్‌కు ప్రతినిధులుగా వస్తున్నారు.

పార్టీ సంఘం (1) శ్రీమతి ఇందిరాగాంధీ (2) శ్రీమతి పట్టాభిరామారావు అమ్మ (3) శ్రీ లాల్ గంగావాల్ లు; బీహారుకు (1) మొరార్జీ దేశాయి (2) కె. పి. సిన్హా (3) శ్రీ జైనారాయణ్ వ్యాస్‌లు; మద్రాసుకు (1) శ్రీ కామరాజ్ నాడార్ (2) శ్రీ ఎస్. కె. దాదప్పలు, మహారాష్ట్రకు (1) శ్రీ కృష్ణ. ఎస్. మలయ్య, (2) శ్రీ మనోహర్ చంద్ర మోహన్ చౌదరి (3) శ్రీ హరిధాపి ఉపాధ్యాయులు, మధ్యభారతానికు (1) శ్రీ ఉ. ఎస్. మల్లయ్య (2) శ్రీ పంవాల్ ఖాన్ (3) శ్రీ ఉమర్ ఖాన్ విద్యాలంకార్‌లు, వింధ్యప్రదేశ్‌కు (1) శ్రీ శ్రీ కృష్ణ సిన్హా (2) డా॥ సుశీలనయ్యార్ (3) శ్రీ జి. హెచ్. కరపాండేలు, మహారాష్ట్రకు (1) శ్రీ జగ్జీవన్‌రాం (2) శ్రీ అస్వాల్‌ఘోష్ (3) డా॥ రాంసుభాగ్ సింగ్‌లు, నాగపూర్‌కు (1) శ్రీ మహావీర్ త్యాగి (2) శ్రీ మాణిక్య లాల్ వర్మలు, విదర్భకు (1) శ్రీ అబిద్ అలీ (2) శ్రీ ఏ. ఎం. థామస్‌లు, మైసూరు కర్ణాటకములకు (1) శ్రీ శ్రీనివాసరావ్ (2) శ్రీ ఫీరోజ్‌ఖాన్ సాహెబ్, (3) శ్రీ జటేశ్వర్ శర్మ (4) శ్రీమతి సి. చంద్రశేఖర్‌లు; పంజాబు, హిమాచల్‌కు (1) శ్రీ గుల్జారిలాల్ నందా (2) శ్రీ భీష్ణుమల్ జైన్ (3) శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ (4) శ్రీ వి. పి. దేశాయ్‌లు; రాజస్థాన్, అజ్మీర్‌లకు (1) శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి (2) శ్రీ దేవకీ నారాయణ్ (3) శ్రీ బిజ్ కిశోర్ శర్మలు; తమిళ్‌నాడుకు (1) శ్రీ బల్వంతరాయ్ మెహతా (2) శ్రీ సుబ్రమణ్యం చౌదరి (3) శ్రీ వాసవదాలు; తిరుకొచ్చి ముల్ బార్లకు (1) శ్రీ ఎస్. కె. పాటిల్ (2) శ్రీ హమీద్ మహమ్మద్ ఇబ్రహీం (3) శ్రీ కె. డి. మాలవీయ (4) శ్రీ మైథిల్ జానలు; ఉత్కళ్‌కు (1) డా॥ బి. సి. రాయ్ (2) శ్రీ సంజీవరెడ్డి (3) శ్రీ అల్గురాయ్ శాస్త్రులు; ఉత్తర ప్రదేశ్‌కు (1) పండిత పంత్ (2) శ్రీ ఖండూభాయ్ దేశాయ్ (3) శ్రీ కె. పి. మూధవన్ నాయర్‌లు; పశ్చిమ బెంగాలుకు (1) శ్రీ కె. పి. మూధవన్ నాయర్ (2) డా॥ శంకర్ దయాల్ శర్మలు నియమితులైనారు.

వస్త్రాల ఎగుమతిలో మాంద్యం

బొంబాయి, జూలై 9: ఈ సంవత్సరం మొదటి 8 మాసాలలో జరిగినవస్త్రాల ఎగుమతి వ్యాపారం గత సంవత్సరం యిదే కాలంలో జరిగిన ఎగుమతుల కంటె ఆరు శాతం తగ్గింది. ఆసియా విపణులలో జపాన్ మనతో తీవ్రంగా పోటీ చేస్తున్నది. జపాన్ వస్త్ర ఎగుమతులు 44 శాతం పెరిగాయి.

కాసింగ్రెస్, జూలై 9: 18 ఏండ్ల లోపు పిల్లలకు హోటళ్లలో అనీ ఎగ్జిక్యూటివ్‌ల అమ్మకపువారికి సుంకం కట్టకుండా అనుమతి ఇవ్వకూడదని జూలై ఇవ్వకూడదు అమెరికా కాంగ్రెస్ ఆమోదించింది.

హైదరాబాదు ఉద్యోగుల కేటాయింపు

ప్రధాన కార్యదర్శుల చర్చలు

హైదరాబాదు, జూలై 10: ప్రస్తుతం హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఈ క్రింది పెద్ద ఉద్యోగులను ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించారని తెలుస్తున్నది: శ్రీయుతులు జహీర్ అహమ్మద్, ఎల్. ఎన్. గుప్త, రాంలాల్, సజఫాలీఖాన్, దామోదర్ రెడ్డి, నీలకంఠ గ్రామ, రమేంద్రరావు, జగజీవన్‌బాబు, రాజేశ్వరరావు, పద్మనాభరెడ్డి, ఎస్. కె. కుమారస్వామి, శివమూర్తి లాల్, బిషన్ రావ్, రంగస్వామి అయ్యంగార్, ఎల్. డి. భాత్రి గారలు.

మహారాష్ట్రానికి ఈ క్రింది పెద్ద ఉద్యోగులను కేటాయించారట: శ్రీయుతులు ఘులామ్‌హైదర్, అబిదాలీ, అబ్దుల్లా, బద్రుద్దీన్ రజ్వీ, ఎస్. మాధవరావు, క్వాజుద్దీన్, మజీదుల్లా గారలు.

శ్రీయుతులు నాగేంద్రబహదూర్, డా॥ కె. ఎస్. షెట్టి, ముకుంద్ గారలను మైసూరు రాష్ట్రానికి కేటాయించినట్లు తెలిసింది.

ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పుల్లారెడ్డి, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వ్యవహారాలు ఉద్యోగి శ్రీ ఆర్. ప్రసాద్ గారలు నేడు ఇక్కడికి వచ్చి హైదరాబాదు ఉద్యోగులతో సమాలోచనలు జరిపారు.

ఉద్యోగుల పంపిణీ కేటాయింపుల సమస్యను ముఖ్యంగా యా బత్ భారత్‌లో పనిచేసే అర్హతలు గల పెద్ద ఉద్యోగులలో ఎవరెవరిని ఏయే రాష్ట్రాలకు కేటాయించాలనే సమస్యను ద్వైపక్షంగా చర్చించుకుని హైదరాబాదు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు, శేషగిరిరావు గారలతో శ్రీ పుల్లారెడ్డి, ప్రసాద్ గారలు సమాలోచనలు జరిపినట్లు తెలిసింది.

గఫార్ ఖాన్‌పై అభియోగం

పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టుకు వారు

లాహోర్, జూలై 9: పాకిస్తాన్ ప్రభుత్వం ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పై మోపిన అభియోగాల విచారణను గుంగాగాలీ ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టు నుంచి పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టుకు మార్చటానికి ప్రధాన న్యాయమూర్తి యస్. ఎ. రహమాన్ అంగీకరించారు.

28 వ తారీకునుంచీ ప్రారంభమయ్యే ఈ విచారణ న్యాయమూర్తి పి. బి. ఆర్ అహమ్మద్ జరుపుతారని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు.

విచారణ పిషావర్‌లో జరిగినా, లాహోర్‌లో జరిగినా తాము కేసు అభ్యంతరం లేదని గఫార్ ఖాన్ అన్నట్టు అయన తరపు న్యాయవాది తెలియపరిచారు.

గఫార్ ఖాన్ పైన 13 నేరాలను ఆరోపించారు. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులను ఈ నేరాలు విచారించే సందర్భంలో వివరించవలసి ఉంటుంది కాబట్టి హైకోర్టులో విచారణ జరుగుతుంది.

మాస్కో, జూలై 10: స్వాతంత్ర్యం కోసం ఉత్తర కొరియా పాల్పడ్డ పోరాటంలో ఆక్షేపం ఒంటరిగా లేదని, ఆ దేశానికి అండగా రష్యా, చైనా, ఇతర కమ్యూనిస్టు రాజ్యాలు వున్నాయని సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ నేడు క్రెమ్లిన్‌లో ఉత్తరకొరియా ప్రధాని కిం ఇల్ సుంగ్‌ను సమ్మానిస్తూ అన్నారు.

పాక్ రక్షణ సన్నాహాలు

కరాచి, జూలై 9: మూడు కోట్ల డాలర్లతో రక్షణ పరికర యంత్రాలను నెలకొల్పేందుకు అమెరికాలో ఒక కంపెనీతో పాకిస్తాన్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నదని అమెరికా రాయబార కార్యాలయం ద్వారా తెలిసింది.

ఈ ఒప్పందంవల్ల సైన్యంలో అన్ని విభాగాలకు ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు అభివృద్ధి చెందుతాయి.

మధ్యరాష్ట్ర సమితి ధర్మకర్తృత్వ సంఘంలో భారతి ప్రతినిధిగా పనిచేసినందుకు శ్రీ రఘురామయ్యకు తెనాలిలో సత్కారం.



పరిశ్రమలమంత్రి శ్రీ కళా వెంకటరావు కాకినాడ తాలూకా, దుర్గదూరు గ్రామంలో చిన్నపుడు గ్రామపంచాయతీ పుస్తకాలు పంచారు. మంత్రి ఎడమ ప్రక్క గాయపడ్డవారు శాసనసభ్యుడు, పంచాయితీ అధ్యక్షుడు శ్రీ రేమళ్ళ తిరుపతిరావు.

ఎక్కువ వెల ఇవ్వకండి

మీరు మేట్టూరు మల్లులు, లాంగ్‌క్లాతు అను మిల్లువారు నిర్ణయించిన చిల్లర ధరలకే (ఎక్సైజు డ్యూటీ మరియు సెస్సు చేర్చి) కొనగలరు.

పరీక్షించండి

మీరు కొను ప్రతి పీసు మీదా కొను మునుపు చిల్లర ధర ముద్రను పరీక్షించియే కొనండి.

METTUR INDUSTRIES LTD

M. 81 MAY 1956

MILL PRICE As. 11/3 PER YARD
EXCISE As. 1/- PER SQ. YARD
CESS 3 PIES PER SQ. YARD
RETAIL PRICE FIXED BY MILL INCLUDING EXCISE AND CESS As. 14/11 PER YARD
SALES TAX EXTRA
MEDIUM
WARP 32
48 INS. x 20 YDS.

METTUR INDUSTRIES LTD METTUR MULL

మేట్టూరు

మల్లులు మరియు లాంగ్‌క్లాతు

M. 81 వెల రూ. 0-14-11 ప్రతి గజానికి
MS. 55 వెల రూ. 1-4-5 ప్రతి గజానికి
M. 101 వెల రూ. 1-1-2 ప్రతి గజానికి
MS. 58 వెల రూ. 1-7-4 ప్రతి గజానికి

అమ్మకపు రుసుము ప్రత్యేకము

తయారు చేయువారు: మేట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, మేట్టూర్ డాం, సేలం జిల్లా.

మేనేజింగ్ ఏజెంటులు: డబ్ల్యు.ఎ. బియర్డ్‌సెల్ & కం.(ప్రైవేట్) లిమిటెడ్, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ ఆషాఢ శు॥ చతుర్థి 1956 సం॥ జూలై 11 బుధవారం సూ॥ చతుర్థి 19-54 వరకు 18-49 పర్యంతం 7-56 ల 9-25 వ పర్యంతం తా 2-14 ల 4-48 వ.

శుభ సంవత్సరం జూలై 12 గురువారం సూ॥ సంవత్సరం 7-26 ప్రాతః 17-4 పర్యంతం 8 58 ల తా 1-30 వ.

ఆంధ్రపత్రిక

ఒక చేయని యొకరించిన పరకక యుద్రియను కల యుపంగాక గగ్గ తా కొరంటు పనిచేయుటకి కళాయుపను కరణధర్మపరమంగెల్డ్ (మహాకారకము)

శ్రీ దుర్ముఖి సం॥ ఆషాఢ శు॥ చతుర్థి బుధవారం

చేనేత పరిశ్రమకు ప్రత్యేక రక్షణ

విద్యుచ్ఛక్తితో పని చేసే మగ్గాలను ప్రోత్సహించాలనే కేంద్రప్రభుత్వ నిర్ణయం చేనేత పారిశ్రామికులలో తీవ్ర అసంతృప్తిని కలిగించినది. సహజమే. ఇరవై చేమగ్గాల మీద జరిగే పనిని ఒక మరమగ్గం మీదనే పూర్తిచేయవచ్చునని చేనేతవస్త్ర పరిశ్రమ సమస్యలను పరిశీలించిన సంఘం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో 28 లక్షల 64 వేల చేమగ్గాలున్నవని అఖిల భారత చేనేత సంఘ సభ్యుడు శ్రీ మూదాని సోమప్ప పెల్లడించారు. చేమగ్గాలకు బదులు విద్యుచ్ఛక్తితో పనిచేసే మగ్గాలను ప్రవేశపెడితే దాదాపు 27 లక్షల మగ్గాలకు పని లేకుండా పోతుంది. చేనేత పారిశ్రామికుల ప్రతినిధులు శ్రీ పోతుప్ప, శ్రీ నాచిముత్తు మొదలియార్, శ్రీ కొండా లక్ష్మన్, శ్రీ రమాకాంతరావు, నవాబ్ అజీజ్ రసూల్ ప్రభుత్వ నూతన విధానాన్ని విమర్శిస్తూ చేసిన ప్రకటన చూస్తే, చేనేత పరిశ్రమ తిరిగి శిథిలావస్థను చేరుతున్నట్లు కన్పిస్తుంది. క్రిందటి అయిదారు సంవత్సరాల్లోనూ కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వాలు చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసినవి. ప్రభుత్వసహాయం, ప్రోత్సాహంవల్ల పదిసంవత్సరాల క్రిందటి కంటె ఇప్పుడు చేనేత పరిశ్రమ స్థితి కొంత మెరుగ్గావుంది. కేంద్రప్రభుత్వం అనుసరింపదలచిన కొత్తవిధానం వల్ల ఇంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమకు చేసిన ఆర్థిక సహాయం నిరుపయోగమవుతుందని ఈ నాయకులు హెచ్చరిస్తున్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో 170కోట్ల గజాల బట్ట ఎక్కువగా తయారు కావలసివుందని ప్రణాళికా సంఘం అంచనా. ఈ అధికంగా కావలసిన బట్టలో మిల్లులు 25 కోట్ల గజాలబట్టనుమాత్రమే తయారు చేస్తవని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. చేనేత పరిశ్రమకు 70 కోట్ల గజాల బట్టను కేటాయించారు. 20 కోట్ల గజాల బట్ట విద్యుచ్ఛక్తి మగ్గాలకు కేటాయించారు. వచ్చే అయిదు సంవత్సరాల్లోనూ కావలసిన 170 కోట్ల గజాలబట్టను చేనేత పారిశ్రామికులే తయారు చేయగలరని శ్రీ సోమప్ప ప్రభృతులు హామీ యిస్తున్నారు. చేనేత పారిశ్రామికులు ఇంత బట్టను తయారు చేయలేరని అభిప్రాయపడి కేంద్ర ప్రభుత్వం ఈ 170 కోట్ల గజాల బట్టను వివిధ రంగాలకు కేటాయించలేదు. దేశంలో ఏ బట్టకు గిరాకీ ఎక్కువగా వుంటున్నదో, ఎగుమతులకు ఏ బట్ట అనుకూలంగా వుంటుందో విచారించుకొని కేంద్రప్రభుత్వం కోటాలను నిర్ణయించి యుండవచ్చును. మిల్లులకు కేటాయించిన 55 కోట్ల గజాలబట్ట దేశంలో వినియోగించడానికి కాదని, ఈబట్ట పూర్తిగా ఎగుమతికేనని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసినా, ఆచరణలో ఇలా జరగదని చేనేత పారిశ్రామిక ప్రతినిధులు భయపడుచున్నారు. ఈవిధంగా కొంత మొత్తాన్ని ఎగుమతికి అని నిర్ణయించడంకంటే మిల్లులు తయారుచేసే బట్టలో కొంత భాగాన్ని విధిగా ఎగుమతి చేయాలని నిబంధించడం ఎక్కువ ప్రయోజనకరమని వీరు భావిస్తున్నారు.

వస్త్రోత్పత్తిని కేవలం ఈ దృష్టితోనే పరిశీలించడం సబబుగాదు. మిల్లుల్లో ఉత్పత్తి అధికం చేయడంవల్ల అదనంగా కొందరికి పని లభింపవచ్చును. మిల్లుల్లో పని చేస్తున్నవారికి ఎక్కువ వేతనాలు లభింపవచ్చును. రోజురోజుకూ ప్రబలుతున్న నిరుద్యోగుల సంఖ్యను తగ్గించడానికి పరిశ్రమలను వృద్ధిచేయక తప్పదు. ప్రజల ఆదాయాన్ని పెంచడానికి వస్తూత్పత్తిని అధికంచేసి, పరిశ్రమలను విస్తృతం చేయక తప్పదు.

కేంద్రప్రభుత్వం చేనేత పరిశ్రమకు ఇప్పుడు కేటాయించిన 70 కోట్ల గజాల బట్టను, పెంచడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలి. ఎవరికీ కేటాయించక 15 కోట్ల గజాల బట్టను కేంద్రప్రభుత్వం అనామతుగా వుంచివేసింది. ఈ మొత్తాన్ని కూడా వెంటనే చేనేత పరిశ్రమకు కేటాయింపవచ్చును. అలాగే విద్యుచ్ఛక్తిమగ్గాలను ప్రస్తుతం కొంత పరిమితంగానే ప్రవేశపెట్టి వాటికి పదికోట్ల గజాల బట్టను మాత్రమే కేటాయించి మిగతా పదికోట్లగజాల బట్టను కూడా చేనేతమగ్గాలకే కేటాయింపవచ్చును. ఈ విధంగా కొద్ది నష్టబాట్లతో 70 కోట్ల గజాల కేటాయింపును నూరు కోట్లకు పెంచవచ్చును.

చేనేతపరిశ్రమలో ప్రస్తుతం ఏటా 150 కోట్ల గజాల బట్ట తయారవుతున్నదనీ, తగిన సౌకర్యాలు, అనవసరమైన ప్రోత్సాహం వుంటే 400 కోట్ల గజాల బట్ట తయారుకాగలదని చేనేత పారిశ్రామిక ప్రముఖులందరూ వాదిస్తున్నారు. ఇప్పటి ఉత్పత్తి రెట్టింపు కావడానికి అవకాశాలున్నవని అంగీకరింపక తప్పదు. చేనేత పారిశ్రామికుల ప్రతినిధులుకూడా ఆధునిక పరికరాల, పద్ధతుల వినియోగానికి గల అవకాశాలను పరిశీలించి, పారిశ్రామికుల పని కాలం తగ్గించడానికి, ఆదాయాన్ని పెంచడానికి గల అవకాశాలను విచారించి ప్రభుత్వం అమలుచేయడానికి తగిన సమగ్ర పథకాన్ని తయారుచేయడం అవసరం.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జూలై 9: నిన్న పుదయం ఇక్కడి కృష్ణానది నీటిమట్టం అపకట్టకు 10-8 అడుగులు పైగా వున్నది. తగ్గుతూ లస్తి కంటిపోతోంది.

టాంగనీకా భవిష్యత్తు

డాక్టర్ రాధాకృష్ణన్ సలహా

దారుస్ సలామ్, జూలై 9: టాంగనీకాను ఒక జాతిగా రూపొందించడానికి జరుగుతున్న కృషి విధిగా జయప్రదం అవుతుందని ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పారు.

సమితి, కామన్వెల్తు ఉభయ సంస్థలతో సంబంధాలు కలిగి ఉండటం టాంగనీకా భవిష్యత్తుకు మేలు అని ఆయన వ్యక్తపరచారు, అనేక జాతులు స్వతంత్రత కొనటానికి కోరికతో కలిసిపోయాయనీ ఉపరాష్ట్రపతి పల్లడించారు.

ఏడువేల పైచిలుకు భారతీయులు పాల్గొన్న ఒక సమావేశంలో ప్రసంగిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ యిలా అన్నారు. ఆటాంగనీకా ప్రజలు, ఒక సమైక్య, స్వతంత్రజాతిగా రూపొందటానికి జరుగుతున్న కృషి ఫలించాలని కోరుతున్నాను. ఈ ప్రయోగం విజయవంతమై తీరుతుంది. వర్గాలు, జాతులపట్ల కొందరు ప్రదర్శిస్తున్న పంకుచిత భావాలను అధిగమించాలి. ఇది ప్రస్తుతి యుగలక్షణం."

స్వాతంత్ర్య సాధనకు యిక్కడి భారతీయులకూడా తమ పాత్రను నిర్వహించేందుకు వీరు హర్షం ప్రకటించారు.

"ఇది మీ మాతృభూమి. మీ భవిష్యత్తు ప్రభుత్వులు యిక్కడివే ప్రదర్శితం కావాలి" అని యిక్కడి స్థిరపడిపోయిన భారతీయులకు ఉపరాష్ట్రపతి పిలుపు యిచ్చారు.

"ఒక జాతి మరొకజాతి పై పెత్తనం చేయకూడదు తగదు. మానవ దృక్పథంలో యిటీవల కొప్ప పరిణామం కలిగింది. ఈ అణాయకులలో ఒక దేశం మరొకదేశంపై అధికారం చలాయించటం ఎంతమాత్రం సాధ్యంకాదు. సంకుచిత విశ్వాసాలను త్రోసిరాజని, విశాల దృక్పథాన్ని అలవరచుకోవాలి పతంలో మానవజాతికి విశాలంతి కల్పుతు" అని డాక్టర్ రాధాకృష్ణన్ హెచ్చరించారు.

ఇంతకు ముందు వీరు, భారతీయులు యూరోపియన్లు ఆఫ్రికా దేశస్థుల సమావేశంలో "వాగరకత భవిష్యత్తు" అంశంపై ఉపన్యసించారు.

ఆసియావాసుల పంథాన్నవలంబించి శ్రీ యమ్. యమ్. రక్తనీ ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

మానవుని అధికారితో పాటు బలహీనతను ప్రపంచించటంలో, డాక్టర్ రాధాకృష్ణన్ మేటి అని శ్రీ రక్తనీ పేర్కొన్నారు. ప్రాచ్య, పాశ్చాత్య సమైక్యతకు వీరు ముఖ్యుడు అని కూడా శ్రీ రక్తనీ పేర్కొన్నారు.

తరవాత టాంగనీకా గవర్నర్ సర్ ఎడ్వర్డు డ్రైవింగ్ డాక్టర్ రాధాకృష్ణన్ సంగతులను కీర్తించారు.

వర్గరహిత సమాజ ఆవిష్కరణలో టాంగనీకా భారతీయులు ముందు ముందు ప్రముఖపాత్రను నిర్వహిస్తారని గవర్నర్ డ్రైవింగ్ ఉపరాష్ట్రపతికి హామీయిచ్చారు.

ఇదిలా, ప్రభుత్వం, పురజనులు, ఉపరాష్ట్రపతికి సన్మానం జరుపుతారు. బ్రిటిష్ తూర్పు, మధ్య ఆఫ్రికాలలో భారత కమిషనర్ శ్రీ వేణుగోపాల్ కూడా ఉపరాష్ట్రపతి గౌరవార్థం విందు చేస్తారు.

ఈ కార్యక్రమం పూర్తి అయిన తరవాత డాక్టర్ రాధాకృష్ణన్ జాంజిబార్‌కు బయలుదేరుతారు.

జాంజిబార్‌లో డాక్టర్ రాధాకృష్ణన్

ప్రజల ఆశయాలు ఫలిస్తాయని విశ్వాసం

జాంజిబార్, జూలై 9: బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలవల్ల జాంజిబార్ ప్రజల ఆశయాలు సఫలం అవుతాయని ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యక్తం చేశారు. యిక్కడి వివిధ తెగలు, సంస్కృతులు, మతాలకు చెందిన ప్రజలు సరుకన భావంతో మెలుగుతున్నారు.

జాంజిబార్‌లోని అరబ్ ఆఫ్రికా వారు, ఆసియా దేశస్థులు తదితరులు ఉపరాష్ట్రపతికి సన్మానపత్రం సమర్పించారు.

బ్రిటిష్ పరిపాలనలో, ఆస్ట్రేలియా, కెనడా, లాంటి కామన్వెల్తు దేశాల ప్రజాస్వామ్య పద్ధతిలో స్వాతంత్ర్యాన్ని సాధించిన అంశాన్ని ఉదాహరిస్తూ అదే విధానం ఆఫ్రికాలో కూడా అవ్వయిస్తుందని డాక్టర్ రాధాకృష్ణన్ చెప్పారు. జాంజిబార్ ప్రజలు కలిసికట్టుగా కృషిచేయగలిగే పక్షంలో వారికి కూడా స్వాతంత్ర్యం త్వరలో సిద్ధిస్తుందని ఉపరాష్ట్రపతి అన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్ దారుస్ సలామ్‌నుంచి ఒక ప్రత్యేక టాంగనీకా ప్రభుత్వ విమానంలో యీ ఉదయం యిక్కడికి వచ్చారు.

దాదాపు మూడు వేలమంది భారతీయులు విమానాశ్రయంవద్ద ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. జాంజిబార్ పోలీసు బ్యాండు బ్రిటిషు, భారతీయ జాతీయగీతాలను ఆలాపించింది.

డాక్టర్ రాధాకృష్ణన్ వివరపత్రికలలో పాదచారియై గమిస్తున్న సమయంలో వీరిపై పుష్పవర్షం కురిసింది.

విద్యా సంస్కరణలు

హ్యూమనిస్ట్

పాఠశాలల్లో విద్యాపాటవం పెంపొందించడానికి కృషి చెయ్యమని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కువమంది పిల్లలు తప్పిపోయిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద పంజాయితీ తీసుకోవలసి వస్తుందని హెచ్చరిక చేసింది. చాల బాగుంది.

పిల్లలు ఇప్పటికంటే బాగా చదువుకోవలసిందే. ఇప్పటికంటే విద్యాపాటవం పెంపొందించవలసిందే. ఇది కేవలం లక్ష్యాలు. మంచి లక్ష్యాలు. మంచి పని చేద్దామనుకోటం ఒకవంతు - మంచి చెయ్యడానికి మంచి మార్గాలలో అందును కృషిచెయ్యడం మరొక వంతు; కష్టంకూడా.

ఎక్కువమంది పిల్లలు పరీక్షలలో కృతార్థులు కావటం అనేది ఒక పని ఫలితం. అంటే ఉపాధ్యాయులు పాఠములు బాగా చెబితే, పిల్లలు వాటిని బాగా చదివితే పరీక్షలలో ఎక్కువమంది కృతార్థులవుతారు.

ఈ సంవత్సరం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువులవల్ల మంచికంటే చెడే ఎక్కువ జరిగినట్లు కనిపిస్తుంది. తప్పిపాఠశాలలోని ఎక్కువమంది పిల్లలు పరీక్షలలో కృతార్థులు కావాలనే కోరిక దాదాపు ప్రతి ప్రధానోపాధ్యాయునికీ ఉంటుంది. అందుకు తగినకృషి లో ప్రధానోపాధ్యాయుని కృషి ఒకవంతుమాత్రమే. ఆయన కృషికి తగ్గట్టు మిగిలిన ఉపాధ్యాయులూ, విద్యార్థులు కూడా కృషి చెయ్యాలి. అప్పుడే ప్రధానోపాధ్యాయుని కృషి ఫలించి ఆయన ఆశయం-కోరిక నెరవేరుతుంది. అంతే కాదు. ఓపిగ్గా కృషిచెయ్యాలనే కోరిక ఉపాధ్యాయులకూ పిల్లలకూ ఉన్నట్టు కనిపించదు. దీనికి అనేక కారణాలుఉన్నవి. వాటిని తరువాత విచారించుదాం.

విద్యాపాటవం ఎక్కువయ్యేందుకు కృషి చెయ్యమన్నారు. అంతేగాని ఒక సంవత్సరం తప్పిపోయిన పాఠశాలలో చదివి తప్పిపోయిన విద్యార్థులను మళ్లీ తమ పాఠశాలలో చేర్చుకోవద్దని ప్రభుత్వం ఆదేశించలేదుగదా.

ఒక సంవత్సరం తప్పిపోయిన విద్యార్థులను, తక్కువమార్కులతో కృతార్థులైన విద్యార్థులను పాఠశాలల్లో చేర్చుకోడానికి నిరాకరించడం అనేది విద్యాపాటవాన్ని పెంపొందించడానికి మార్గమనే అపోహ ఒకటి కనిపిస్తున్నది. విద్యాపాటవం పెంపొందించడానికి ఇది మార్గంకాదు సరికదా, కారణాలు చెప్పి, చెప్పకుండానో కొంతమందిని పాఠశాలల్లో చేర్చుకోవడం అన్యాయం.

రాజ్యాంగ విరుద్ధం

బడికివెళ్లి చదువుకునే వయస్సు వచ్చిన పిల్లలందరికీ విద్యాబోధన పౌరాణాలు కలిపించాలని ఉద్దేశించబడ్డ భారత రాజ్యాంగానికి ఇటువంటిచర్య విరుద్ధంకూడా నేమో.

అందుకే "మమ్మల్ని ఏం చెయ్యమంటారూ? చోటులేదు" అనో లేకపోతే "పిల్లల పక్షగమ్గా యి. వీళ్లిల్లో చేర్చుకుంటే మిగతా పిల్లలు కూడా పారిపోతారు" అనో ప్రధానోపాధ్యాయులు ప్రత్యుత్తరాలు పరోక్షంగానో ప్రత్యక్షంగానో చెప్పినట్లు వెలువడుతున్నట్టుగా చెప్పడానికి వీలులేదు.

"చెడిపోయిన పిల్లల వల్ల మిగతా పిల్లలుకూడా చెడిపోతారు. తెలివి తక్కువ కొడుకులకు ఎంతని చెప్పి నా ప్రయోజనం ఏమిటి?" అనే వైఖరి చాలా విచిత్రమైనది. విచిత్రమంటే కార్యకారణ వాదానికి విలువడని వైఖరి.

జన్మతః కొంతమంది తెలివిగలవారు గానూ, మరికొంతమంది తెలివితక్కువవారుగానూ, కొంతమంది బుద్ధిమంతులుగానూ మరి కొంతమంది అల్లరి పిల్లలుగానూ ఉంటారనేందుకు మన పద్యశాస్త్రం దీన్ని బలం కనిపించదు.

కొంతమంది తెలివిగలవారు తెలివిగల వారుగా ఉంటారు. తెలివిగలవారికి ఒక విషయం ఒకసారి తెలిసితే తెలుస్తుంది. కొంతమంది తెలివితక్కువవారికి రెండు మూడు సార్లు చెప్పవలసివస్తుంది. కొంతమంది పిల్లలకు పరిసరాలంటే పరుగులు ఎక్కువగా ఉండదు. మరికొంతమందికి ప్రతి దాన్ని తాకి, చూచి, వినితెలుసుకుందామనీ, అది తమలో కలిగించే 'వికారాలను' బయటికి తెలుపడమనే పరుగులు ఎక్కువగా ఉంటుంది.

పిల్లవాడి పరుగులాలాన్ని విద్యా పద్ధతుల్లో వినియోగించుకోలేకపోవడం అతన్ని పెడదోవపట్టిస్తుంది. దీనికే మనం "అల్లరి అంటాం" ముఖ్యంగా 12-18 సంవత్సరాల వయస్సు పిల్లల్లో ఈ పరుగులాటం ఎక్కువ ఈ వయస్సు పిలలకు తీవ్రత ఎక్కువ. కిష్టమైన విషయాలను మాత్రమే సుతారంగా, పరుగంగా, మృదువుగా బోధించకలిగితే బాగుగా నేర్చుకోగలరు.

మాధ్యమిక పాఠశాలలో పిల్లలు చదివేవయస్సు అది. అక్కడివాళ్లు ఉపాధ్యాయులు, విద్యాబోధకులూ చదివినవారు కాబట్టి. ఏకారణంవల్ల పైతేనేం అక్కడ జరిగే లోపాలు కారణంగా విద్యార్థులు అటు ఉన్నతి పాఠశాలల్లో, కళాశాలల్లోనూ, ఇటు పరీక్షలలోనూ విచిత్రంగా తయారవుతున్నారు.

సహానుభూతితో పరుగుల్వలను పరిశీలించి తిన్నవారణోపాయాలను అన్వేషించే కృషిలేకపోతే విద్యాపాటవం పెంపొందిలాలదు. విద్యాపాటవాన్ని పెంపొందించుకోవడమే కొంతమంది విద్యార్థులకు లోధ్రవాసాకర్యం లేకుండాచేయడం జాతికి పెద్దచెరుపు.

ఈ దశలో పిల్లలకు కౌంసిలింగు చెయ్యాలనే కోరికకూడా ఉంటుంది.

పిల్లల లోపమా?

ఇటువంటి దశలో పిల్లల కిష్టమైన కార్యాలను, ముఖ్యంగా పరుగులాలాన్ని, జాగ్రత్తగా పరిగ్గా వినియోగించుకోలేకపోవడంవల్ల వారిలో నిరర్థక, నిష్ప్రయోజక వ్యాపారాలు ఎక్కువవుతున్నవి. అందువల్ల పాఠశాలలను వదలి అన్యవిధాలవారు కృషిచేయడం జరుగుతున్నది. లోపం ఎక్కడ ఉన్నదీ? పిల్లల్లోనా? క్రింద కౌంసిలింగు వల్ల స్పష్టంగా చెప్పవచ్చు.

ఒకోపాఠశాలు పరిగ్గా వదవని పిల్లలు పటుపులై పెద్దప్రజ్ఞాళుల వాక్రుంచిన నిదర్శనలు ఆనేకంఉన్నవి. ఒకోక చెప్పినపాఠం నుద్దుండని పిల్లలలో చాలామంది ఇతర రంగాలలో కిష్టపాటు ప్రదర్శించిన నిదర్శనలు కూడా ఉన్నవి. కనుక పిల్లలలో లోపం అంటూఉంటే అది అన్ని రంగాలలో కనిపించాలి. అందుకనే ఒక మన పర్వ్ కాస్త్రవేత్త ఇట్లా అన్నాడు. "ఏ పిల్లవాడూ జన్మతః తెలివితక్కువవాడు కాడు. మరి పిల్లవాడూ జన్మతః అల్లరివాడుకాడు. కాకపోతే కొంతమందికి ఎక్కువ ధారణాశక్తి ఉంటుంది. మరికొందరికి ధారణాశక్తిని అలవాటుగా నేర్పవలసి ఉంటుంది. అలవాటుగా ధారణ శక్తిని నేర్పితే పిల్లలు బాగుపడ్డారు. కాని ఎక్కువ ధారణ శక్తిగల వారికి తగిన యావలు చూపించకపోతే మాత్రం ప్రమాదం."

మన ఒళ్ళో ఒక తరగతిలో పరిగ్గా చదవనిపిల్లలుపరీక్షల్లోతప్పితే-వారిని మన ఒళ్ళోనే చేర్చుకోకపోతే ఇక వారిని ఏ ఒళ్ళో ఎవరు చేర్చుకుంటారూ?

అభిరుచులకూ, ఆసక్తులకూ తగ్గ పద్ధతులలో విశిష్ట లక్ష్యాన్ని పాఠం చేసి విద్యావిధానం లేకపోవడంవల్ల పిల్లలు పెడదోవన పట్టడంలో ఆశ్చర్యమేమీ లేదు. కాని, ఒక చెంప విద్యావిధానం పూర్తిగా మారాలి అంటూనే, మరొక చెంప ఇదే విద్యావిధానాన్ని పరోక్షరూపంలో ప్రవేశపెట్టి 'విద్యాపాటవాన్ని' పెంపొందించాలి అనడమే చాలావిచిత్రం. విద్యాపాటవం అంటే ఏమిటి? ఏది విద్యకి ఎటువంటి విద్య ప్రస్తుతం అవసరం? అనే సమస్యలను నిర్ణయించి పిల్లల దృష్టిని ఆకర్షించేట్లు బోధించగల పద్ధతులను రూపొందించాలి. భవిష్యత్ పౌరులను తయారుచేస్తున్నామన్న సమ్మకం, చేసేది గొప్ప వృత్తి అన్న విశ్వాసం ఉపాధ్యాయులకు కలిగించి, దీనిగురించి లేకుండా వారు వృత్తిని చేయగల పరిస్థితులను నెలకొల్పాలి. ఇది క్రమంగా జరగవలసిన కృషి. నిజమే. కాని, కొంతమంది పిల్లలకు పాఠశాలల్లో ప్రవేశానుమతి నిరాకరించటం అనేది ఆ పరిణామానికి విరుద్ధమైన మార్గం కాదు. పైగా ఇట్లా కొంతమంది పిల్లలు "మొద్దులు" "పదుద్దాయిలు" "పనికిరానివాళ్లు" అని నిర్ణయించే పద్ధతివల్ల వెనుకపడిన తరగతుల భవిష్యత్తు బాగుచెయ్యాలని కృషిచేసే రోజుల్లో, భవిష్యత్తులో ఏర్పడనున్న వెనుకబడిన తరగతులను ఇప్పుడు పురుదులు వేసే ప్రయత్నం ఉన్నదని గ్రహించడం అవసరం. విద్యాపాటవాన్ని పెంపొందించడమంటే "తెలివిగల వాణ్ణి" ఇంకా ఎక్కువ "తెలివిగల వాణ్ణి చేసి" "తెలివి తక్కువవాణ్ణి" ఇంకా తెలివి తక్కువవాణ్ణిగా చేయటం కాదు.

సంపాదకునకు లేఖలు

మధ్యతరగతి ఐనాందార్లు

ఆర్యా, ఈనాందారికి విలువ - మధ్యతరగతి ప్రజలు తమ ఆర్థికమును ఈనాం భూముల రూపములో కొనుక్కుని కౌలుకిచ్చిన వారిపై దీని ప్రభావము-

ఆర్యా, ఈ విలువ వలన జాగ్రత్తగా వస్తువే ఈనాందార్లు:

(1) ధనిక ఈనాందార్లు-అనగా 20 ఎకరములు నుండి 100 ఎకరములవరకు గలవారు 20%

(2) మధ్య తరగతి - అనగా ఒక్క ఈనాం భూమి గలవారు కూడ 80%

లాభించే రైతులు

(1) మధ్య తరగతి రైతులు-5 నుంచి 10 ఎకరములు స్వంతి ఆస్తులు గల వారు 50%

(2) పేదరైతులు - 1 నుంచి 5 ఎకరములు వరకు గలవారుకూడ 50%.

ఈనాందారి విలువ జమీందార వలెగాక మధ్యతరగతి అనవచ్చే ప్రజలు తమ కష్టార్జితములను ఈనాంభూముల రూపములో కొనుక్కుని కౌలుకు యిచ్చిన భూప్రాములపై యిది ఎక్కువగా (అనగా 80 %) వర్తించి వారిని పేద వారినిగా తయారుచేయుచున్నది. ఇది రాష్ట్రములోని లక్షలాది మధ్యతరగతి అనవచ్చే కుటుంబములను, వారి ఆర్థిక స్థోమతను క్రుంగదీయుచున్నది.

ఇది జరాయితీ భూమి పంపాదించుకుని కౌలుకిచ్చిన వారికి వర్తించదు. ఈనాంభూమిని (వంద ఎకరములన్నూ) స్వంతసేద్యముచేయుచున్న వారికిని వర్తించదు.

అయితే స్వంతసేద్యముచేసికొనవలసినచో వారినియమము ఎట్టిదనిన-పరిమితముగానున్న శ్రీశారీరికము చేసికొనుక్కున్న ఈ నాంభూమి సాగుసేయుటవలన కుటుంబములు గడువక లేక ఆపాధ (దిక్కులేనివారు, ముసలితనమువారు, మంగళంతనము లేనివారు, ఆనారోగ్యులు, స్త్రీలు, చిన్న చిన్న వృత్తులు, లేక ఉద్యోగములు చేసేవారు) కారణములవలన, లేక స్వంతసేద్యముకన భూములు అందుబాటులోలేక (అనగా పల్లెటూరు (గ్రామములనుండుట) యుండుటవలనూ జరాయితీభూములు వలెకాక పటిసీ ఆధీనలో కొనుక్కుంటూ కౌలుకు యిచ్చుచుండిరి. తాము చేసేవృత్తులు లేక ఉద్యోగములతోడు పద్ధేధ్యాయముతో (భూముల కనుమూపనముతో) కాలక్షేపములు చేయుచుండిరి. ఈబిల్లు యిటువంటి వారికే ఎక్కువగా వర్తించుచున్నది.

మరియూ ఈబిల్లువలన రైతుకూలీలు పరిస్థితి యధాతథముగ నేయున్నది. ఈ బిల్లువలన సంక్రమించే యీనాం భూములు చాలవరకు స్వంత ఆస్తులు గలిగిన మధ్యతరగతి రైతులకే సంక్రమించుచున్నవి.

ఈబిల్లులోని పట్టపరిశీలన విషయములో మూడింట రెండువంతుల భూమిని రైతుకు దక్కలు పరచుట ఈనాందారుకు "తనకు మాలిన ధర్మము"గా పరిగణించినది. ఏలనన ఈమధ్య తరగతి ఈనాందార్లు తాము కొనుక్కున్న వారేగాని దానములు పట్టినవారు మాత్రముగాదు. పిల్లల భవిష్యత్తుకై భూములరూపములో దాచుకొనుటవలనాతనిహీనూడుగాఅవగాడు. అవగా నిరాస్తి అనిభావము. ఇప్పుడు దానిని కూడ దరాస్తిగా పరిగణింపవలయును. ఈ మధ్యతరగతి అనబడే ఈనాందార్లే ఎక్కువగా భూములను రైతుకూలీలను పిలిచి కౌలు యిచ్చి, వారితో సమానముగా పెట్టుబడులు, బకాయిలు, గాలివానలు మొదలగు నష్టములు అనుభవించుచూ, ప్రభుత్వపన్నులు కట్టుచుంటూ భూమిపారమును పట్టి పంట (వరి, పొగాకు, చెరుకు, పసుపు) దొక్క విలువలనుబట్టి, సమంచితమైన భాగము పుచ్చుకుంటూ రైతుకూలీలను యింతిరగూర్చి మధ్యతరగతి పొయికి దెచ్చువారు. ధనిక యీనాందార్లు ఏనాటినుంచియో స్వంత సేద్యములు చేయుచున్నే యున్నారు. పూర్తి ఫలములను పొందుచునే యున్నారు.

ఈ బిలును అమలు జరుపుటలో గరిష్ట పరిమితులున్నూ వ్యవహాయము లేక వృత్తి (ఉద్యోగము కూడ) ఏది చేసికొనుటకూ ఈనాందారుకు నిర్బంధము అమలు జరుపుట చాల ముఖ్యావసరం. హిందూ ధర్మ సంస్థలతో పాటు పరిమితముగా ఆస్తులుగల స్త్రీలను, ఆనాథ స్త్రీలను, వేరేవృత్తులు లేనివారిని యీ బిల్లునుంచి వదలి పెట్టవలెను (Exempt) ఆవిధముగావదలిన భూములకు రైతువారీ పట్టాలు యివ్వగోరెదను.

లక్కరాజు సుబ్బారావు గారి భూసంస్కరణల నివేదికలోని కౌలుదారీ విధానము అమలు జరుపుట యుదాహరణము. ఈనాము లయినవనూ, జరాయితీలయినవనూ వ్యవహాయ కమతములకు గరిష్ట పరిమితులు నిర్ణయించి మిగిలిన భూమిని రైతుకూలీలకు కౌలుగా యిప్పించి వారి జీవనప్రమాణము వృద్ధి చేయుట చాల అవసరము. ఈనాములకు పట్ట పరిహారమునకు శాస్త్రీయం తయారు ఒకే నిర్ణయము చేయుట వలన యీ మధ్యతరగతి యీనాందారులను మరీ క్రుంగదీయనవలసి వస్తుంది. ఇందులో కొన్ని భూములు చాల పారవంతమైనవై వరి, చెరకు, పొగాకు, పసుపు పండుచున్నవి. వాటి ధరలు సుమారు 5 నుంచి 5 వేల వరకు గలవు- కావ ఈనాందార్లకార్యకు సంబంధించిన మర్యాదకు 20 రెట్లు యిప్పించుట న్యాయముగా తోచుచున్నది.

గాని ఎసెంబ్లీలోని గౌరవ ప్రతినిధులు, పత్రికలు ఈ విషయాన్నియూ ఆలోచించి న్యాయపక్షపరిహారము రైతువంచిగానీ త్వమునుంచిగాని ఈ మధ్యతరగతి యీనాందార్లకు మట్టకెప్పి రాష్ట్రంలోని పిరి. పటుంబములకు న్యాయం చేకూర్చగోరెదను - మేలుపరం, పరం హక్కులుగల ఈ నాము పూర్తిగా బిల్లునుంచి వదలివేయుదను - మధ్యతరగతి ప్రజల ఆర్థికతిపు యిచ్చి కొనుక్కొనుటయందు భూములు కొనుక్కొనుటయందు న్యాయపులలో దాచుకొనుటయందు సుస్థిరమైన విధానమును అమలుగోరెదను—మధ్యతరగతి ప్రజ ఆందోళనలుగల్గి వారియొక్క కష్టసుఖములు కంటుపడుచున్నవి.

దం॥ దాధిట్ల శ్రీరామచంద్రజా

* * *

శృంగవరపుకోట తాలూ రైతుల ఇబ్బందులు

ఆర్యా, శృంగవరపుకోట తాలూకాలో ఈమధ్య అతివృష్టి ఫలితంగా అనేక చెరువులకు గండ్లు పడి పంటలన్నీ తరలిపోయినవి. చెరువుకట్టులు నామకరణియాన్ని పంట భూములన్నీ ఇసుక మేటలు వేసినవి, రైతులు గానీ తీరనిష్టం పంథ నించి ముఖ్యంగా శృంగవరపు కోటలో సీతారామపాకరం, గంటాడాపాలెం, జగన్నాథపాకరం, కర్రి జానకిపట్టు, ముద్దెగడ్డ, రాజయ్యపేటగడ్డ, పేపు చెరువులు మొదలయినవానికి మొన్న మరమత్తు పనులు చేయించారు. తాత్కాలికపు మరమ్మత్తులు కొనడం అధిక వర్షానికి తట్టుకొనలేక పూర్తి గండ్లు పడిపోయినవి. పరిహారపట్టుకని పెంచున్న పరిహారంతా పోయినది. పరిహారాలు పెంచవలసి ఉన్నది. పరిహారములు లేక రైతులు చాలా బాధపడుచున్నారు.

ప్రభుత్వమువారు ఈ కాలువ పంట చెరువులకు పూర్తిగా మరామత్తు పనులు చేయించవలసిందిగానను రైతులు కొత్తగా పరిహారం పూర్తిగా పరిహారాలు, ఎకరాలు తక్కువగా తీసుకుంటున్నారు. ఇంతగా పరిహారం చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

శృంగవరపుకోట: ముక్కు రంగారావు

* * *

గోదావరి స్టేషనులో వసతుల లోపము

ఆర్యా, ఆంధ్రదేశములో అత్యధిక ఎక్కువ రద్దీగల పరిస్థితి కలదు. ప్రయాణీకులు పరిస్థితి వసతులకు కలిగించుటకు త్వరగా తయారుచేయాలి. తత్కాలికి పనులు చేసినారు. పైగా ఇప్పుడు తీసివేయుటకు రైతులు పట్టు, ప్రజలలో ఆందోళన అప్పుడే రైల్వే అధికారులు కూడా జరుగు తూ రాజమండ్రి ప్రజలకు ప్రయాణీకులు కూడా గోదావరి స్టేషనుపట్ల చాలా అవసరము.

ఇక 2 వ ప్లాట్ ఫారం ప్రయ

రాజకీయాల్లో న్యాయవాదుల పాత్ర

శ్రీ అనంతశయనం సలహా

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, జూలై 9: న్యాయవాదుల రాజకీయాల్లో (ఏ పార్టీలో చేరి అయినా సరే) ప్రధానపాత్ర వహించడానికి కృషి చేయకపోవడం వలనా, ప్రజాసమస్యలను పరిష్కరించే భారాన్ని వహించడానికి చొరవ చేయకపోవడంచేతా తమ ఆర్జన మీదనే దృష్టిపుంచుకొని ప్రవర్తిస్తూ ఉండడం మూలంగానూ ప్రజాస్వామికంలో తమకు దక్కవలసిన ప్రాధాన్యాన్ని పొందలేకపోతున్నారని శ్రీ అనంతశయనం హెచ్చరించారు.

న్యాయవాది సంఘం నిన్న లోక్ అదాలత్ పతి శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారికి స్వాగతమిచ్చి గౌరవించేశారు. న్యాయవాది సంఘాధ్యక్షుడు శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య స్వాగతం చెప్పారు.

జిల్లాజడ్జీ శ్రీ టి. హెచ్. ఎం. సదాశివయ్య, సబ్‌జడి శ్రీ సుబ్బారామమూర్తి, సబ్‌కలెక్టర్ బి. శ్రీనివాసాచారి, ఇన్‌కంటాక్సు అసిస్టెంటు కమిషనర్ శ్రీ ఆర్. బి. రామస్వామి, ఆదాయ పన్నుల ఉద్యోగి శ్రీ భాగవతుల వెంకటరత్నం, న్యాయవాది సంఘ సభ్యులూ యిందులో పాల్గొన్నారు.

శ్రీ అనంతశయనం ప్రసంగిస్తూ- భారతి స్వాతంత్ర్య పోరాటంలో న్యాయవాదులు అగ్రగాములై నిలచి ఎంతో ప్రముఖపాత్ర వహించారో వివరించి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మహాత్మాగాంధీ, శ్రీ జవహర్‌లాల్, శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ భులాసు పాంబమూర్తి న్యాయవాదులు కాబట్టే వారి నాయకత్వం అంతమహత్తరమైనదన్నారు.

గుంటూరు - మాచర్ల రైలు మార్గం

బెజవాడ మండలం ఆమోదానికి మార్పు

బెజవాడ, జూలై 9: బాపట్లపల్లి నుంచి గుంటూరు-మాచర్ల చిన్న రైలు నిర్వహణ భాగాలను బెజవాడ రైల్వే మండలం నిర్వహణలోకి మార్చారు.

[illegible] మే నెలలో ఈ విభాగాలను ఏర్పాటు చేశారు. ఇంతవరకూ ఇవి గుంటూరు రైల్వే మండలం అజమాయిషీలో ఉంటూ వచ్చినవి. గూడూరు-రేణిగుంట పెద్దరైలు మార్గం నిర్మాణం పూర్తి అయిన తరువాత ఈ విభాగాన్ని కూడా బెజవాడ రైల్వే మండలం నిర్వహణలోకి మార్చుతారు.

రెండవపంచవర్ష ప్రణాళిక కాలంలో రైలుమార్గాల సౌకర్యాల పందర్భంగా జరిగే కృషిని బెజవాడ మండల సూపరింటెండెంట్ శ్రీ ఎమ్. ఎస్. మూర్తి వివరించారు. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో గూడూరు రేణిగుంట రైలుమార్గాన్ని పెద్ద రైలు మార్గంగా (బ్రాడ్ గేజ్) మార్చుతారు. కాలాగ్ సైడింగ్‌ను అవరణలోని సామాన్ల రైళ్లు ఆగే కేంద్రం, తిరుతిర కేంద్రాల పునర్నిర్మాణం, విజయవాడ-గుంటూరు రైలు మార్గాల మధ్య ప్లాట్‌ఫారం నిర్మాణం, ఒంగోలు స్టేషను పునర్నిర్మాణం, తెనాలి స్టేషను అభివృద్ధి, బెజవాడ రైలు స్టేషను అవరణ పునర్నిర్మాణం, బెజవాడ స్టేషను పునర్నిర్మాణం, రాజమండ్రి స్టేషను అవరణ పునర్నిర్మాణం రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో జరుగుతాయి. వీటికి మొత్తం అంచనా వేసిన ఖర్చు రు. 160 లక్షలు అని శ్రీ మూర్తి వివరించారు.

ఆయన ఇంకా ఇట్లా చెప్పారు: బెజవాడ రైల్వే మండలంలో రిజర్వాలు సౌకర్యాలను అభివృద్ధి చెయ్యడానికి వీలుగా, రద్దీని తగ్గించేందుకు 15 స్టేషన్లలో పనిచేయగల ఒక దాన్ని ఏర్పాటు చేసి సరకుల పరిశీలన (కాకింగ్) కొత్తగా ఏర్పాటు చేశారు. 18 మైళ్ళ దూరంలో బెజవాడ-గూడూరు మధ్య ఒంట రైలుమార్గం వేసే పని, గూడూరు-రేణిగుంట మార్గాన్ని పెద్ద రైలు మార్గంగా మార్చేపని జరుగుతున్నవి."

"సామర్లకోట-రాజమండ్రి మధ్య ఒంటరైలు మార్గం పని, బెజవాడ-గుడివాడ మార్గాన్ని విద్యుదీకరణ మార్గంగా మార్చి, గుడివాడ-భీమవరం మార్గాన్ని పెద్దరైలు మార్గంగా మార్చే ప్రతిపాదనలను అధికారులు శ్రద్ధగా అలోచిస్తున్నారు."

"ప్రయాణీకుల సౌకర్యానికి విజయవాడ, గుడివాడ, మార్గంలో చేకిన్లు, పెట్టెలు, బలి వేసే స్థలాలు ఇరవైలు కొత్తగా ఏర్పాటు చేశారు."

రైల్వే వారి ఘనత

పంచాయతీ ఎన్నికలు జూలై 4 తేదీన జరిగినవి. అన్నికలకు ముందు [illegible] శ్రీ సుబ్బారావు [illegible] ఆదాయపు పన్నుల ఉద్యోగులు శ్రీ కొక్కిలగడ్డ రామయ్య ఈ పాయింటులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాలల చిత్రకళాపోటీ

గుంజాంజిల్లా డ్రాయింగ్ ఉపాధ్యాయసంఘ కృషి

బరంపురం, జూలై 7: గంజాం జిల్లా డ్రాయింగ్ ఉపాధ్యాయసంఘం బాల చిత్రకళలో పోటీయేర్పాటు చేస్తున్నారు. ఈ పోటీలో, 18 యేళ్ల లోపు బాలురు, 20 యేళ్ల లోపు బాలికలు పాలొనవచ్చు. మామూలు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు 12" × 9"కు పెద్దవి గాకుండా 8" × 6"కు తగ్గకుండా వ్రాసి పంపవచ్చు. వయస్సును బట్టి, ఉత్తమ చిత్రాలకు బహుమతులిస్తారు. కార్యదర్శి గంజాంజిల్లా డ్రాయింగు ఉపాధ్యాయసంఘం బరంపురం- చిరువారూకు, తమ పూర్తి పేరు వయస్సు చిరునామా వ్రాసి బొమ్మలు పంపవచ్చు.

ఆంధ్రక్రైస్తవ కళాశాల

స్ట్రైక్ భవనానికి ప్రారంభోత్సవం

గుంటూరు, జూలై 7: ఆంధ్రక్రైస్తవ కళాశాలలో డాక్టరు జె. రామస్ట్రైక్ పేరిట కట్టించిన కొత్తభవనాలకు పార్లమెంట్ సభ్యుడు శ్రీ కొత్తి రఘురామయ్య నిన్న ప్రారంభోత్సవం చేశారు. సభికులకు కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ టి. ఎస్. పాల్ స్వాగతం చెప్పారు.

విద్యాభివృద్ధికి డాక్టరు స్ట్రైక్ చేసిన కృషిని శ్రీ రఘురామయ్య వివరించారు. శ్రీ పాల్ వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో అంబరు చర్మ శిక్షణ

రాజమండ్రి, జూలై 7: అఖిల భారతీయ గ్రామోద్యోగసంఘ శ్రీ విక్రమ మందిరంలో ఏర్పాటుచేసిన అంబరు చర్మశిక్షణ తిరగతులకు శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వెన్నేటి సత్యనారాయణ అధ్యక్షతవహించారు. డాక్టరు పరమానంద, ఎఫ్. మయూర్ స్వాగతం చెప్పారు. చర్మశిక్షణ ఉపయోగం వివరిస్తూ విరామ కాలంలో మిహిళలు ఈ చర్మశిక్షణ అదనంగా ఆదాయం సంపాదించగలరన్నారు. శ్రీ అనంతశయనం గాంధీజీ కళా జనాభాలో ఎక్కువ మంది స్త్రీ పురుషులకు పెట్టుబడి దారీ వర్గ ప్రమేయం లేకుండా ఆదాయం వచ్చే మార్గం చూపారన్నారు. (స్వ. వి.)

శ్రీ అనంతశయనంకు చిత్తూరులో సత్కారం

చిత్తూరు, జూలై 9: లోక్ సభా పతి శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్‌కి చిత్తూరు న్యాయవాదులసంఘం నిన్న సత్కారం చేశారు. జిల్లాజడ్జి శ్రీ పరిపాలం, న్యాయవాదులు విందులో పాల్గొన్నారు.

చిత్తూరు న్యాయవాది కీ॥ శే॥ వి. ఆర్. పార్థసారథి అయ్యంగార్ చిత్రపటాన్ని న్యాయవాది సంఘం కార్యాలయంలో శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఆవిష్కరించారు. శ్రీమతి జైదేహి పాటక చేరీ జరిగింది. న్యాయవాదిసంఘం కార్యదర్శి శ్రీ కె. సుబ్బరామయ్య వందన సమర్పణ చేశారు.

కీ॥ శే॥ శ్రీ సాలప బాపనయ్య

రాజమండ్రి, జూలై 7: 30 వర్షకిందట రాజమండ్రి పురపాలక సంఘ న్యాయిలుగా పనిచేసిన ప్రముఖ న్యాయవాది శ్రీ సాలప బాపనయ్య నిన్న సాయంత్రం స్వర్గస్థులైనారు. శ్రీ బాపనయ్య స్థానిక శ్రీ రామకృష్ణ సేవాసమితికి అధ్యక్షులు. వారి వయస్సు 70 సంవత్సరాలు. వారి కిద్దరు కుమారులు. ఒకరు డాక్టరు. సాలప సత్యనారాయణ (వీరాలు). రెండవవారు శ్రీ సాలప శివప్రకాశం. శ్రీ బాపనయ్య మరణం పట్ల పంతులు ఎ. సూర్యనారాయణ రాజమండ్రి వాణిజ్యసంఘపతి ఆదికేశవులు సారం యీ రోజున ఈ పట్టణంలో దుకాణాలు మూసివేశారు. (స్వ. వి.)

కలకత్తా-బొంబాయి నౌకాయాన వ్యవస్థ

ఆంధ్ర రేవులకు ప్రయోజనం

భీమునిపట్టణం, జూలై 9: ఆంధ్ర కోస్తా రేవుల మీదుగా కలకత్తానుంచి బొంబాయికి సరుకుల రవాణా, ప్రయాణికుల నౌకలను నడిపే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ గౌతు లచ్చన్న అన్నారు.

ఇంకా ఎక్కువ పంటలు పండించడానికి కృషిచేయుమని రైతులకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కందుల ఓబుల రెడ్డి విజ్ఞప్తి చేశారు.

తినకు సమర్పించిన విజ్ఞప్తులకు సమాధానంగా శ్రీ లచ్చన్న ఇట్లా అన్నారు: "కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం సిఫార్సుచేసిన సిఫార్సులో వాల్తేరు మీదుగా భీమునిపట్టణం-విజయవనరం రైలుమార్గం వేసే ప్రతిపాదన లేదు. కొత్త రైలుమార్గాలను సిఫార్సుచేసే సందర్భంలో కేంద్రప్రభుత్వం కొన్ని పరతులు నిర్ణయించారు. అందువల్ల ఈ మార్గాన్ని సిఫార్సుచేసే అవకాశం లేకపోయింది. ఆంధ్ర తెలంగాణాలు కలిసి 'ఆంధ్రప్రదేశ్' ఏర్పడిన తరువాతి మన రాష్ట్రానికి మరికొన్ని రైలు మార్గాలు మంజూరయ్యే అవకాశం ఉన్నది. ఈ రైలు మార్గం సంగతి ప్రభుత్వం అప్పుడు పరిశీలించవచ్చు."

"భీముని పట్టణం రేవు అభివృద్ధికి కొంత డబ్బు మంజూరయింది. ప్రభుత్వ కార్యాలయాలలో కొన్నింటికి ఇక్కడికి మార్చే సంగతిని ముఖ్యమంత్రి నిర్ణయించాలి." డెప్యూటీపోలీస్ సూపరింటెండెంట్ శ్రీ లటీఫ్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎమ్. సుధీంద్రనాథరావు వెంటరా స్థానిక హరిజన విద్యార్థి వసతిగృహాన్ని శ్రీ లచ్చన్న మాచారు. మంత్రులిద్దరి గౌరవార్థం పురపాలక సంఘం తిరపున విందు జరిగింది.

ఆంధ్ర ప్రభుత్వ ఋణ సేకరణ

కర్నూలు, జూలై 10: ఆంధ్ర ప్రభుత్వం సేకరించదలచిన ఋణం విషయమై, రిజర్వు బ్యాంకుతో చర్చించడానికి ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రావు, బొంబాయి వెళ్లారు.

ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డి, శాసన సభలో బడ్జెట్ ప్రతిపాదిస్తూ, ప్రభుత్వం ప్రజలనుండి 6 కోట్లు అప్పు సేకరించదలచినదని చెప్పిన సంగతి తెలిసినదే. ఈ మొత్తం ప్రభుత్వశాఖలలో జమగా చూపారు.

గుంటూరులో చిత్రకళా ప్రదర్శనం

గుంటూరు, జూలై 8: ఆంధ్ర చిత్రకళా పరిషత్ ఆధ్వర్యాన, యీ నెల 21 నుండి 27 వరకూ, గుంటూరు జిల్లా మ్యూజియం హాలులో చిత్రశిల్పకళా ప్రదర్శనం యేర్పాటు చేస్తున్నారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు ప్రారంభోత్సవం చేస్తారు. ఉత్తమ వర చిత్రానికి, గవర్నరు శ్రీ త్రివేది బహుమతిగా 200/-ల విలువ గల బంగారు పతకము, ఉత్తమ ప్రకృతి వర్ణచిత్రానికి మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బహుమతిని, ఉత్తమ శిల్పానికి న్యాయమూర్తి బహుమతిని యిస్తారు. 16 ఏళ్లలోపు పిల్లల వర చిత్రాలలో ఉత్తమ చిత్రానికి శ్రీ ఎస్. రాధాకృష్ణన్ బహుమతిని, రూపచిత్రాలలో ఉత్తమమైన దానికి శ్రీ బి. రామకృష్ణరావు బహుమతిని, చిత్రకారిణులు ఉత్తమ చిత్రానికి శ్రీ టి. విశ్వనాథం బహుమతిని యిస్తారు.

వివరీత వర్ణాల మూలంగాను, హైదరాబాదులో జూలై మొదటి వారంలో ఒక ప్రదర్శన యేర్పాటు అవడంవల్ల, ఇదివరలో ప్రకటించినట్లు జూలై 14 నుండి 22వరకు, యీ ప్రదర్శన జరపడానికి వీలులేక పోయిందని, ప్రదర్శనకు చిత్రాలు, శిల్పాలు పంపదలచువారు, జూలై 17లోపుగా పంపాలని కార్యదర్శి తెలుపుతున్నారు.

మద్దూరు పంచాయతీ: హైకోర్టు ఉత్తర్వు

నిడదవోలు, జూలై 8: మద్దూరి గ్రామపంచాయతీబోర్డు అధ్యక్షుని ఎన్నికను తాత్కాలికంగా నిలిపివేస్తూ, ఆంధ్ర హైకోర్టు ఉత్తర్వు జారీ చేసింది.

పంచాయితీలోని 8 వార్డులకూ పంచాయితీలో సంప్రదించకుండా చే 9 స్థానాలు చేసి, ఎన్నికలు జరిపించారని, అందువల్ల ఎన్నికలు చెల్లవనీ. పంచాయితీ మాజీ అధ్యక్షులు శ్రీ కొనూరు గాంధి దాఖలు చేసిన దరఖాస్తుపై, దరఖాస్తు విచారణ తేలే వరకూ, అధ్యక్షుని ఎన్నిక నిలిపివేస్తూ, హైకోర్టు, యీ ఉత్తర్వు జారీచేసింది.

లాటరి ద్వారా పుర పాలక అధ్యక్షుడు

విజయనగరంలో ఎన్నిక

విజయనగరం, జూలై 10: ఈ పుర పాలక సంఘానికి అధ్యక్షులుగా శ్రీ అప్పాస్వామి అప్పన్న దొర (బాబ్జీ) లాటరీ ద్వారా ఎన్నికైనారు. వీరికి, వీరితో పోటీచేసిన డా॥ బి. వి. సంజీవరావుకు సమంగా ఓట్లు రావడంవల్ల, గెలుపు లాటరీ ద్వారా నిర్ణయించారు. డా॥ సంజీవరావు పేరును శ్రీ రొంగలి పద్మనాభి ప్యామ ప్రతిపాదించగా, శ్రీ సరిపాక కృష్ణమూర్తి బలపరచారు. శ్రీ అప్పాస్వామి అప్పన్న దొర పేరును శ్రీ చిత్తా శ్రీరామమూర్తి ప్రతిపాదించగా, శ్రీ కె. సత్యనారాయణ పట్నాయక్ బలపరచారు. అధ్యక్షులు లిద్దరు ఒటు చేయలేదు. ఇద్దరికి చెరి 15 ఓట్లు వచ్చాయి. 10 ఏళ్ల క్రితం వాడిచే చీట్లు తీయించగా, శ్రీ అప్పాస్వామి అప్పన్న పేరు వచ్చింది. ఆయన గెలుపొందినట్లు ప్రకటించారు.

ఈ సమావేశానికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు అధ్యక్షత వహించారు. పురపాలక సంఘ సభ్యులు మొత్తం 32 మంది హాజరైనారు.

గ్రామస్థుల స్వయం కృషి

2 ఫర్లాంగుల రోడ్డు నిర్మాణం

కాళహస్తి, జూలై 8: తిరుమంజం వారి కండ్రిగ గ్రామంనుంచి తిరుపతి-కాళహస్తిరోడ్ వరకూ సుమారు రెండు ఫర్లాంగుల రోడ్ ను శ్రమదానంగా ఆ గ్రామప్రజలు వందమంది నిర్మించారు. కొటూరు కేంద్రం అభివృద్ధిశాఖ శ్రీ సుబ్రహ్మణ్యం తిదితిరులు తిరుమంజం వారి కండ్రిగ గ్రామానికి వెళ్ళి ఒక్క రోజులో ఈ పని పూర్తి చేసేట్లు గ్రామస్థులను ప్రోత్సహించారు. శ్రీ డి. వి. నారాయణస్వామి తిదితిర వందమంది గ్రామస్థులు ఈ పని పూర్తి చేశారు.

మదనపల్లి న్యాయవాదికి స్వర్ణోత్సవం

మదనపల్లి, జూలై 7: ప్రముఖ న్యాయవాది శ్రీ ఆర్. సుబ్బాశాస్త్రులు 50 సంవత్సరములుగా న్యాయవాది వృత్తిలో పనిచేస్తున్నందున న్యాయవాది సంఘం మంగళవారం సాయంత్రం వారికి స్వర్ణోత్సవం జరిపారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. వేదాంతాచారి మాట్లాడుతూ శ్రీ శాస్త్రులవారి శక్తిసామర్థ్యాలను ప్రస్తుతించి వారిని అభినందించారు. సంఘ అధ్యక్షులు శ్రీ కె. భీమరావు శ్రీ శాస్త్రులకు పూలమాల వేసి సత్కరించారు. జిల్లా మునసబ్ శ్రీ కె. యం. కృష్ణమూర్తి శ్రీ శాస్త్రుల గుణగణములు గూర్చి ప్రశంసించారు. న్యాయవాది సంఘం తరుకు గావించిన గౌరవమునకు శ్రీ శాస్త్రులు కృతజ్ఞతలు తెలిపుచూ సంఘమునకు వంద రూపాయలు విరాళముగా యిచ్చారు. ఈ సందర్భములో న్యాయవాది సంఘమువారు విందు చేశారు.

మద్రాసు, జూలై 10: అంబత్తూరు వెళ్ళే బస్సులో ప్రయాణం చేస్తున్న బస్సు ఇన్‌స్పెక్టరు అయినవరం వద్దదిగి ఎదురుగా వస్తున్న బస్సులోకి ఎక్కటానికి ప్రయత్నించగా ప్రమాదవశాత్తు బస్సు క్రింద పడ్డాడు. అతనిని ఆస్పత్రిలో చేర్చగా నిన్న రాత్రి దివంగతుడాయెను.

హెూషియార్పూర్ సంఘటనలు

శ్రీ పంత్‌తో పంజాబ్ నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జూలై 9: హిందూ మహాసభ, మహాపంజాబ్ సమితి ప్రతినిధులు దేశీయాంగ మంత్రి పండిత గోవింద వల్లభపంత్, మౌలానా ఆజాద్‌ను కలుసుకొని పంజాబ్ పరిస్థితిని చర్చించారు. వీరు ముఖ్యంగా హెూషియార్పూర్‌లో మామూలు పరిస్థితిని నెలకొల్పేఅంశంపై సంభాషణలు జరిపినట్లు తెలుస్తున్నది. ఆమ్గ్య హెూషియార్పూర్‌లో సమితి ఊరేగింపుపై పోలీసులు లాటీ ప్రయోగం చేయటంవల్ల ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. మూడు వారాలకుపైగా అక్కడ హర్తాళ్ సాగుతున్నది.

ఈ సంఘటనలపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని మహాసభ, సమితి నాయకులు గట్టిగా పట్టుపట్టినట్లు చెప్తున్నారు.

ఈ దర్యాప్తు పురస్కరించుకొని, జన సంఘ నాయకుడు శ్రీ యజ్ఞదత్ గత 14 రోజులనుంచి నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

మధ్యభారత్‌లో బందిపోటు దొంగల వధ

గ్వాలియర్, జూలై 9: రూపా అనే వాడి నాయకత్వాన తిరుగుతున్నా బందిపోటు దొంగల ముఠాకు చెందిన దయారాం చమార్ అనే గజదొంగ ఇవాళ చనిపోయాడని తెలుస్తోంది. ఈ నెల 2వ తారీఖున భిండ్ జిల్లా సాగర్ కాపూరా అనే గ్రామంలో ప్రత్యేక పోలీసు దళానికి దొంగలముఠాకూ జరిగిన సంఘర్షణలో ఇతడు విపరీతంగా గాయపడ్డాడు.

ఈ సంఘర్షణలో సేవారామ్ అనే మరొకదొంగ వెంటనే చనిపోయాడు.

వీరిద్దరి మరణంతో 'రూపా' తిప్పముఠాలో మిగిలినవారు ఇంకెవ్వరూ లేరని పోలీసులు భావిస్తున్నారు.

ఈ సందర్భంలో ప్రత్యేక పోలీసు దళానికి చెందిన సైనసింగ్ అనే సిపాయి చనిపోయాడు.

ఊకల్లులో పి. ఎస్. పి. సత్యాగ్రహం

వరంగలు, జూలై 8: ఊకల్లు గ్రామంలో హరిజనులకు భూమిపై హక్కు యిప్పించేందుకు ప్రజాసోషలిస్టుపార్టీ సాగిస్తున్న సత్యాగ్రహంలో, రెండవ జట్టు అరెస్టు అయింది. ఈ జట్టులో నలుగురు సత్యాగ్రహులున్నారు. జట్టుకు నాయకత్వం వహించిన పి. ఎస్. పి. కార్యకర్త శ్రీ లక్ష్మయ్యగారి మగతాముగ్గురు, హరిజనులు. ఈ ముగ్గురు యిప్పుడు పేచీలో ఉన్న భూమిని ఏకపాలా అనుమతిపై 10 సంవత్సరాలుగా దున్నుకుంటున్నారు.

ఈ జట్టులోని నలుగురిని, మొదటి జట్టులోని ర్గురిని కోర్టులో హాజరుపరచారు. కోర్టు జామీను యివ్వడానికి నిరాకరించి, నిర్బంధంలో ఉంచాలని ఉత్తర్వు చేసింది.

రవ లేదీన పోలీసులు, 447 సెక్షన్ ప్రకారం, సత్యాగ్రహులపై అభియోగం మోపుతూ, పేరారోపణపత్రం దాఖలు చేశారు.

ఎడ్లధరలు

మద్రాస్, జూలై 10: జూన్ 30వ తేదీతో అంతమైన పక్షంలో యీ దిగువ కేంద్రాలలో ఎడ్ల ధరలు యీల్లా ఉన్నాయి.

విజయనగరం 1వ తరగతి ఎద్దులు 2 నుంచి 4 పండ్లవి రు. 500 నుంచి 800 4 నుంచి 6 పండ్లవి 600 నుంచి 850 పూర్తి పండవి 250 నుంచి 350 2వ తరగతి 2 నుంచి 4 పండ్లవి 250 నుంచి 375, 4 నుంచి 6 పండ్లవి 225 నుంచి 375 పూర్తి పండవి 200 నుంచి 225.

ఒంగోలు: 1వ తరగతి 2 నుంచి 4 పండ్లవి రూ 1750 4 నుంచి 6 పండ్లవి రూ 1600 పూర్తిపండ్లవి 1200.

కందుకూరు: 1వ తరగతి 2 నుంచి 4 పండ్లవి 1000 నుంచి 1200 4 నుంచి 6 పండ్లవి 1100 నుంచి 1250 పూర్తి పండ్లవి 800 నుంచి 900. 2వ తరగతి 2 నుంచి 4 పండ్లవి 900 నుంచి 950 4 నుంచి 6 పండ్లవి. 1000 నుంచి 1500 పూర్తి పండ్లవి 850 నుంచి 950.

విదేశాలనుంచి సంస్కృతం పట్టాలు

దేశంలో పట్టినదుస్థితి

గూడూరు, జూలై 7: "మనభాషను మనం మరచిపోయి చివరికి పాశ్చాత్యదేశాలకు వెళ్ళి సంస్కృతంలో ఎమ్. ఏ. డిగ్రీలను సంపాదించుకు రావడం ఎంత దౌర్భాగ్యమో మనమందరం గుర్తించాలి." అని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర సంస్కృత పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తూ గూడూరు సబ్‌కలెక్టరు శ్రీ ఎన్. కె. సేతు నిన్న అన్నారు.

శ్రీయుతులు శ్రీ కంఠం కృష్ణారావు, యజ్ఞ నారాయణయ్య, గొట్టుముక్కల రామయ్య, యజ్ఞమిల్లి కామేశ్వరరావు మొదలైనవారు సభికు వచ్చారు.

సంస్కృతిభాష ప్రాముఖ్యాన్ని వివరించుతూ శ్రీ సేతు ఇట్లా అన్నారు: "సంస్కృతం భారతదేశ ప్రధాన భాష. భారతీయ విజ్ఞానమంతా సంస్కృతంలోనే ఉన్నది. పరాయి ప్రభుత్వంహయాంలో మనసంస్కృతి విజ్ఞానాలను విస్మరించాం. స్వరాజ్యం వచ్చిన తరువాతి సంస్కృతభాష అభివృద్ధికి కొంత కృషి జరుగుతున్నది."

"జర్మనీ, ఇంగ్లండ్, అమెరికావంటి విదేశాలలో సంస్కృతి పాండిత్యం అలవరచుకున్న పండితులేకాక విమర్శకాగ్రేసరులు, తిత్వవేత్తలూ ఉన్నారు. మనభాషను మనం మరచిపోయి చివరికి భారతీయులు విదేశాలకు వెళ్లి సంస్కృతంలో ఎమ్. ఏ. డిగ్రీ తెచ్చుకోవలసిన పరిస్థితి రావడం ఎంత దౌర్భాగ్యమో మనం గమనించాలి."

ఉచితంగా సంస్కృతభాషా బోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు పాహిత్యవిద్యా ప్రవీణ శ్రీ చెనుకూరు జయచంద్రశాస్త్రిని శ్రీ సేతు ప్రశంసించారు.

సంస్కృతిభాష విషయమై జరుగుతున్న వాదోపవాదాలను శ్రీ శ్రీకంఠం కృష్ణారావు వివరించారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ పాఠశాలను ఏర్పాటుచేశారు. అందరికీ సులభమయ్యే సంస్కృతంలో శ్రీ జయచంద్రశాస్త్రి ప్రసంగించారు. దేవస్థానం కార్యనిర్వహణ ఉద్యోగి శ్రీ చంద్రహాస వందన సమర్పణ చేశారు.

బాపట్ల వ్యవసాయ కళాశాల

మద్రాసు, జూలై 10: బాపట్లవ్యవసాయ కళాశాలలో చేరేనిమిత్తం దరఖాస్తులు పెట్టుకున్న 491 మంది విద్యార్థులలో 362 మందిని, అధ్యర్థుల నిర్ణాయక సంఘం 3 రోజులపాటు పరీక్షించి 94 మందిని ప్రవేశార్థులుగా నిర్ణయించారు. వెనుకపడిన జాతులకు కేటాయించిన 13 స్థానాలకు ముగ్గురు మాత్రమే దరఖాస్తులు పెట్టుకున్నారు. ఆ ముగ్గురినీ చేర్చుకున్నారు. అభ్యర్థులందరూ జూలై 16వ తేదీలోగా కళాశాలలో చేరాలి.

Steel Craft

ఆల్ స్టీల్ కప్ బోర్డులు



నాణ్యత, దృఢత, మన్నిక పాటిలేనివి.

ఈ వీరువాణ ద్వారా మైనవి గట్టివి. ఆఫీసు, ఇంటి అవసరాలకు అనువైనవి.

కోడ్ నెం.: CI: స్టాండర్డ్ కప్ బోర్డు — SC 9: ఒక రకపు కప్ బోర్డు — MC 12: మైనర్ కప్ బోర్డు

స్పీడ్-ఏ-వే (ప్రైవేట్) లిమిటెడ్,
35/5, మౌంటు రోడ్, మద్రాసు - 2.
ఫోన్: 85225 తంతి: PERKDIESEL

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.

తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1.

భారత్ క్రాస్వర్డ్సు

195వ వారం పోటీ ఫలితం: 1211112221212221

అడ్జుడికేషన్ కమిటీ: 1. శ్రీ రాధాకృష్ణమూర్తి B.S.C., B.E., చెండుమంగళం, 2. శ్రీ ఆర్. కృష్ణ అయ్యర్, నాగపట్నం, 3. శ్రీ పి. నారాయణరెడ్డి, భూస్వామి, హిందూపురం, 4. శ్రీ ఆర్. వి. శ్రీకాంతం, సూపరింటెండెంటు రెమండ్ హోం, సేలం, 5. శ్రీ కె. ఎస్. వంజాంజెయ్య, H. M. తూంకూర్.

193వ వారపు బహుమతుల పంపిణీ: 1-వ బహుమతి రు. 2700లు; 2-వ బహుమతి రు. 6లు; (బోనసు రు. 25), 3-వ బహుమతి రు. 1-12.0 (బోనసు రు. 0-12-0), 4-వ బహుమతి రు. 0 12-0.

కలెక్టరులు, డిపో ఏజెంటులు ప్రతిచోటా కావలెను.

భారత్ క్రాస్వర్డ్సు (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-2.

అత్తగారలు మంచి 'కలప' వృక్షాలు పెంచాలి

సంతతికి రాబడి వచ్చే పద్ధతి: న్యా॥ శ్రీ చంద్రారెడ్డి హితవు

గుంటూరు, జూలై 8: అత్తగార్లూ, అత్తలు అయ్యేవారూ 'రోజ్ వుడ్' చెట్లను పెంచే విషయమై శ్రద్ధ వహిస్తే కుమార్తెలకూ, కోడళ్లకూ, కొంత ధనసహాయం చేసే సౌకర్యం ఏర్పడివుంటుందని జిల్లా వస్త్రప్రదర్శన మందిరంలో వన మహోత్సవ సభను ప్రారంభించుతూ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అన్నారు.

కేవలం మొక్కలను నాటడంతో సరిపోదనీ, మొక్కల పోషణ విషయమై శ్రద్ధ అవసరమనీ శ్రీ చంద్రారెడ్డి అన్నారు, రోడ్లప్రక్క చెట్లనెందును కొట్టివేసే వారికి జరిమానా విధించాలన్నారు.

శ్రీ భగవాన్‌దాస్ వందన సమర్పణ చేశారు. పంచవర్ష ప్రణాళిక కృషి వివరించే చలనచిత్ర ప్రదర్శన జరిగింది.



Adverte

డిస్ట్రిబ్యూటరు:
మెసర్సు ఆర్మీ క్రేడిట్ ఏజెన్సీస్, గులాబ్ చంద్ రోడ్, విజయవాడ-1.

చేనేత పరిశ్రమకు ప్రమాదం?

ప్రభుత్వ నూతన వస్త్రోత్పత్తి విధానంపై విమర్శ

బొంబాయి, జూలై 9: ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వస్త్రోత్పత్తి విధానం అనులు జరిగే పక్షంలో లక్షలకొలది చేనేత పారిశ్రామికులు నిరుద్యోగులు కావటం మూలంగా చేనేత పరిశ్రమ స్తంభించి పోయే ప్రమాదమున్నదని అఖిల భారత చేనేత సమితి సభ్యులు ఒక హెచ్చరిక చేశారు.

ఈ సమితిలో శ్రీయుతులు మూవాని పోమప్పు, కవాజ్ అయిజాజ్ రసూల్, యస్. పి. జాచిమత్తు ముదలియార్, జాన్పెర్ల రమాకాంతిరావు, లక్ష్మణ్ బాపూజీ కొండా సభ్యులుగా ఉన్నారు.

ఇక్కడ ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ వీరు యిలా చెప్పారు "చేనేత పరిశ్రమ దేశం అంతటా సుస్థిరంగా పాతుకుపోయింది. ఇతరపుటీరపరిశ్రమలకు యింతటి సామూహికత, శక్తి ప్రత్తులు లేవు. ప్రభుత్వ నూతన విధానం యీ పరిశ్రమను సమూలంగా తుడిచి వేయగలదు.

"ఈవిధానాన్ని ఆచరణలో పెట్టే పక్షంలో లక్షలకొలది చేనేత కార్మికులు వృత్తి కోలుపోవడంవల్ల దేశంలో సాంఘికవ్యవస్థ అస్తవ్యస్తం అవుతుంది.

ఈ అయిదుగురు సభ్యులు అఖిల భారత చేనేత మార్కెటింగ్ సహకార సంఘాల డైరెక్టర్లు.

వీరిలో శ్రీయుతులు రసూల్, ముదలియార్, రమాకాంతిరావు, కొండాలు ఉత్తరప్రదేశ్, మద్రాసు, ఆంధ్ర, హైదరాబాదు రాష్ట్ర చేనేత సంఘాల అధ్యక్షులుగాకూడా పనిచేస్తున్నారు.

చేనేతరంగంలో మరమగ్గాలను ప్రవేశపెట్టటంతోపాటు, మిల్లు వస్త్ర పరిశ్రమకు అదనపు కోటాను దత్తం చేయటాన్ని వీరు తీవ్రంగా ప్రతిఘటించారు

ద్వితీయ ప్రణాళికలో దేశానికి 170 కోట్ల గజాల వస్త్రాలు అదనంగా కావలసి ఉన్నది ప్రభుత్వ నూతన విధానం ద్వారా యీ ఉత్పత్తిలో 85 కోట్ల గజాలు మిల్లు పరిశ్రమకు లభిస్తుంది. 70 కోట్ల గజాలు చేనేత పరిశ్రమకూ, 20 కోట్ల గజాలు మరమగ్గాలకూ కేటాయించారు ఇది చేనేతరంగానికి వర్తిస్తుంది. అంటే దత్తాపు 80 కోట్ల గజాలు కేటాయించి మిగిలిన 150 కోట్ల గజాలు అలా అలాగుతుగా ఉంచారు. ఈ మొత్తాన్ని కూడా ముందుముందు దీనికే అప్పగిస్తారు

మరమగ్గాలకు ప్రతిఘటన

వీరింకా యిలా అన్నారు: మరమగ్గాలు, చేనేత పరిశ్రమాభివృద్ధికి గొడ్డలిపెట్టులాంటివి.

ఈ పరిశ్రమను పిటీపీటీని తట్టుకోవటం కూడా కష్టం. మరమగ్గాలకు, కార్మికులు పరిశ్రమను ఎదుర్కొంటున్న లాభనష్టాలు లేక పోవటం పెనుప్రమాదం చేసే పరిశ్రమకు కల్పించిన పన్ను సౌకర్యాలు పనుకూర్చుటంవల్ల యీ మరమగ్గాల పరిశ్రమకు పట్టపగ్గాలు ఉండవు.

"ప్రభుత్వం భవిష్య ద్విధానాలను రూపొందించటంలో, యిదివరలో చేకూరిన అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలి లోగడ మరమగ్గాలను ప్రవేశపెట్టిన ప్రదేశాల్లో చేనేత పరిశ్రమ విపరీతంగా దెబ్బతిన్నది.

"ఒక మరమగ్గం 20 చేనుగ్గాలను సులభాయాసంగా పడగొట్టుతుందని కాబట్టి అంగీకరించింది. చేనేత పరిశ్రమను ఉద్ధరిస్తామని పదేపదే చెప్పుతుంటున్న ప్రభుత్వం మొత్తం చేనేత పరిశ్రమను నాశనంచేసే మరమగ్గాలను ఎలా ప్రవేశపెట్టగలదో అనూహ్యము"

170 కోట్ల గజాలను చేనేత పరిశ్రమకు కేటాయించాలి

తరవాత శ్రీ పోమప్ప మాట్లాడుతూ ద్వితీయ ప్రణాళికలో లక్ష్యమైన అదనపు 170 కోట్ల గజాల వస్త్రాన్ని ఒక్క చేనేత పరిశ్రమకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో 22 లక్షల మగ్గాలున్నాయనీ ఒక మగ్గం రోజుకు ఆరుగజాల వస్త్రాన్ని నేసినప్పటికీ, 400 కోట్ల గజాలు ఉత్పత్తి అవుతుందని వీరు చెప్పారు. ప్రస్తుతం చేనుగ్గాలు ఏటా 150 కోట్ల గజాలను చేస్తున్నాయి.

చేనేత పరిశ్రమకు అవకాశాన్ని యివ్వాలి

"ప్రభుత్వం యీ విధమైన నిర్ణయాన్ని చేసే ముందు చేనేత పరిశ్రమకు ఒక అవకాశాన్ని యిచ్చి ఉండవలసింది. చేనేత విపణిలో మిల్లులు ప్రవేశించటం వల్ల యీ ఉత్పత్తి తగ్గింది. చేనేత కార్మికుల అభివృద్ధి కార్యక్రమం యిప్పుడిప్పుడే ఆరంభం అవుతున్నది. పెన్షను నిధినుంచి యిస్తున్న సహాయం వాలుగోవంతు మగ్గాలకు కూడా చేరటం లేదు. ఇది కూడా సహకార సంఘాలకు మాత్రమే లభిస్తున్నది."

ప్రభుత్వం, మిలుల రంగానికి అదనంగా 35 కోట్ల గజాల మగ్గాలు యించటం బ్రహ్మాండమైన తప్పిదం అవుతుందని యీ అయిదుగురు సభ్యులు ముక్తకంఠంతో చెప్పారు. సామ్యవాద వ్యవస్థ, వికేంద్రీకరణ సిద్ధాంతాలకు, ప్రభుత్వం నూతన వస్త్రోత్పత్తి విధానం పూర్తి వ్యతిరేకమని వీరు వ్యక్తం చేశారు.

ఎనుములు పేరుతో మిల్లులకు అదనంగా యిచ్చిన 146 వందల మగ్గాలు అప్రస్తుతమనీ, యీ చర్య చేనేత పరిశ్రమపై తీవ్రంగా దెబ్బతీస్తుందనీ యీ సభ్యులు విమర్శించారు.

బళ్ళారిలో వైద్య వసతులు

కళాశాల ఉండాలనివిజ్ఞప్తి

బళ్ళారి, జూలై 8: బళ్ళారిలో వైద్యకళాశాలను ఏర్పాటు చేయిందనని అధ్యర్థించుతూ ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రి వాడకందార్ల సంఘం మైసూరు వైద్యశాఖ డైరెక్టరుకు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ప్రభుత్వ ఆసుపత్రిని మైసూరు వైద్యశాఖ డైరెక్టరు శ్రీ కె. వెంకటసుబ్బయ్య నిన్న తనిఖీ చేశారు. బళ్ళారిలో జిల్లా ఆసుపత్రియేగాక తుయచికిత్సాలయం, తిదితిర చికిత్సాలయాలు ఉన్నవనీ వైద్యకళాశాలకు ఇవన్నీ ఉపయోగపడ్తవని వివరించారు. కర్ణాటకంలో బళ్ళారి ప్రాముఖ్యాన్ని వైద్యశాఖ డైరెక్టరుకు శ్రీ డి. హెచ్. వెంకోబరావు వివరించటం చేశారు.

మహిళల ఆసుపత్రిని ప్రస్తుతము ఉన్నచోటు నుంచి జిల్లా కేంద్ర ఆసుపత్రి సమీపానికి మార్చివేయమని కూడా డైరెక్టరును ఈ సంఘం కోరారు.

ఆసుపత్రిలోని వివిధ భాగాలను వైద్యశాఖ డైరెక్టరుకు జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు గోయార్ చూపించారు. రు 1 లక్షతో చేసే ఎక్స్‌రే చికిత్సా యంత్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయించమని సూచించారు.

తారాబాద్ ఆయుర్వేద కళాశాలను కూడా డైరెక్టరు చూచారు. శ్రీయుతులు డి. వేణుగోపాలాచారి, లింగారెడ్డి, డాక్టరు ఆచార్య, డాక్టరు మర్లి ప్యాగతం చెప్పారు. విద్యార్థుల సభలో వైద్యశాఖ డైరెక్టరు ప్రసంగించారు.

ఆగస్టు 8 న ఆంధ్ర శాసనసభ సమావేశం

కర్నూలు, జూలై 10: ఆంధ్ర శాసనసభ కడపసారి సమావేశం, ఆగస్టు 8 న ప్రారంభమవుతుందని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, యివాళ పత్రికా విలేఖరులతో చెప్పారు. గవర్నరు ప్రారంభిస్తారు. మూడు వారాలపాటు సమావేశం జరుగవచ్చు.

రెండవ ప్రణాళిక కాలంలో బహుళార్థ సాధక పాఠశాలలు

400 ఏర్పాటు చేస్తారని కేంద్ర ఉపమంత్రి వివరణ

హైదరాబాదు, జూలై 9: రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశంలో 400 బహుళార్థ సాధక పాఠశాలలను ఏర్పాటు చేస్తారని కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి డాక్టరు శ్రీమాలీ చెప్పారు. ప్రస్తుతం అటువంటివి 400 పాఠశాలలున్నవి.

నివేశవర్షనీ బహుళార్థసాధక ఉన్నత పాఠశాల కొత్త భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టరు మాలీ పెద్దిధంగా అన్నారు. పథకు హైదరాబాదు విద్యాశాఖమంత్రి డాక్టరు గోపాలరావు ఎక్బోటే అధ్యక్షత వహించారు. బహుళార్థ సాధక పాఠశాలల ప్రయోజనాలను డాక్టరు మాలీ ఇట్లా వివరించారు: "ప్రజాస్వామిక పరిపాలన శ్రేయస్సు దృష్ట్యా, ప్రజలు కావాలంటున్న నూతన సమాజం నెలకొల్పడానికి ఇటువంటి పాఠశాలలు అవసరం. ఆసక్తి అభిలాషలకు అనుగుణంగా, శక్తి సామర్థ్యాలను వినియోగించుకుని ఎవరికివారు అభివృద్ధిలోకి రాగలపరిస్థితులను తీసుకు రావడం ఈ కొత్త పాఠశాలల కర్తవ్యం."

"మేధాశక్తి సంపన్నులు, బలిష్ఠులు అనే రెండురకాల మనుషులను ప్రస్తుత విద్యావిధానం తయారు చేసింది. ఈ విభజనవల్ల సమాజం అంతా కృత్రిమమయిపోయింది. ప్రజాస్వామిక ప్రభుత్వంలో మేధాశక్తి సంపన్నులకూ బలిష్ఠులకూ మధ్యగల తేడాలను తొలగించడం అవసరం. ప్రజలందరూ అన్ని విధాలా అభివృద్ధి చెందడానికి వీలుగా మేధాశక్తి సంపన్నులకూడా శారీరకశ్రమ చేయాలి."

"ఉన్నతి పాఠశాలలో చదువుపూర్తి కాగానే విశ్వవిద్యాలయంలో చేరడమే కర్తవ్యమని విద్యార్థులు భావించే పద్ధతిని బహుళార్థ సాధక పాఠశాలలు తొలగిస్తవి. పాఠశాలల్లో విద్య పూర్తి చేసిన విద్యార్థులలో నూటికి 80 మంది రకరకాల వృత్తులలో చేరుతున్న జీతాలు చాలా ఉన్నవి. ప్రస్తుత విద్యావిధానం కారణంగా మనదేశంలో అటువంటిది సాధ్యం కావడం లేదు."

"రెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో అవసరమయ్యే శిక్షణ పొందిన పనివారిని ఈ పాఠశాలలు తయారు చేస్తవి."

నివేశ వర్షనీ సమావేశ మందిరానికి అంతకు ముందు డాక్టరు మాలీ శంకుస్థాపన చేసి వ్యవస్థోత్సవం హుండీలను అమ్మకానికి ప్రారంభోత్సవం చేశారు.

భారత సాధు సమాజ్

సలహాదారుగా శ్రీ నందా నియామకం

న్యూఢిల్లీ, జూలై 9: భారత సేవక సమాజ్ అధ్యక్షుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, భారత సాధు సమాజ సలహా సంఘానికి శ్రీ గుల్జారీలాల్ నందాను అధ్యక్షుడుగా నియమించారు.

ఆ సంఘానికి, శ్రీ జె. పి. అగర్వాల్‌ను గౌరవ కార్యదర్శిగా, శ్రీ జస్టిస్ కృష్ణ చాందీవాలాను గౌరవ కోశాధిపతిగాను శ్రీ నందా నియమించారు.

సలహా సంఘంలో మిగతా సభ్యులు అత్మార్ ముఖ్యమంత్రి హరిభాయ్ ఉపాధ్యాయ, శ్రీ జుగల్ కిశోర్ బిర్లా, కృష్ణ ప్రసాద్, (భా. సే. సంఘ కార్యదర్శి) సుందర్ భవనశర్మ, హరికిషన్ అగర్వాల్, శ్రీమతి మదాలస అగర్వాల్ అనిరుద్ధ్ సింగ్, శ్రీ ఎం. బి. మత్తిల్.

ప్రపంచ నౌకారవాణా సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 9: 1958వ సంవత్సరంలో జరుగబోయే 41వ నౌకారవాణా సంఘ సమావేశానికి కొనలపిన సన్నాహాలను చేసేందుకు అంతర్జాతీయ కార్మిక సంఘ ఆధ్వర్యాన లండన్‌లో సెప్టెంబర్ 19వ తేదీన ఒక సమావేశం ప్రారంభి మవుతుంది. సమావేశానికి ఆహ్వాన పత్రాలు అందిన దేశాలలో భారతదేశం ఒకటి.

ఈ దేశాల నుంచి ప్రభుత్వం తరఫున, కార్మికుల తరఫున నౌకాయజమానుల తరఫున ముగ్గురేసి ప్రతినిధులు సమావేశానికి హాజరు కావచ్చును. అవసరమని తోచితే మరికొంతమంది సలహాదారులను కూడా వీరి వెంట తీసుకు వచ్చవచ్చును.

నౌకారవాణాకు సంబంధించిన వివిధ వర్గాల వారితో సంప్రదించి తరువాత భారత ప్రభుత్వం ఒక ప్రతినిధి వర్గాన్ని నియమిస్తుంది.

గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థలకు సహాయం

శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ ప్రకటన

అహమదాబాద్, జూలై 9: 'వివిధ రాష్ట్రాలలోను గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసే సంస్థలు, నష్టంమీద నడుస్తున్నట్లయితే, వాటికి కేంద్రప్రభుత్వం ధన సహాయం చేసి, వాటి విస్తరణకు తోడ్పడుతుంది' అని ప్లానింగు, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ చెప్పారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే కార్యక్రమాలు అనులు జరపడానికి ధనసహాయంక్రింద కేంద్రప్రభుత్వం రూ. 75 కోటు ప్రత్యేకించిందని, శ్రీ హాథీ చెప్పారు. ఇదిగాక, ఉపాధి లేని వారికి ఉపాధి కల్పించే విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకు, కేంద్రప్రభుత్వం ఈ సంవత్సరం ఇదివరకే రు. 4 కోట్లు మంజూరు చేసింది.

"గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే నిమిత్తం, అన్ని రాష్ట్రాలలోను, గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థలు యేర్పాటు కావాలని నిర్ణయమైంది. కొన్ని రాష్ట్రాలలో అప్పుడే యీ సంస్థలు యేర్పాటయినాయి. లాభంమీద నడిచే సంస్థలకు, కేంద్రం ధన సహాయం చేయగలదు. గ్రామీణవిద్యుత్ సంస్థల నిర్వహణపై పెచ్చెలాభాలను, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తిదితిర పరిపాలనా కార్యక్రమాలకు వినియోగించక, గ్రామీణ విద్యుత్ సరఫరా కార్యక్రమాన్ని విస్తృతం చేయడానికి వినియోగించాలి గ్రామీణ విద్యుత్ సరఫరా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలను కోరింది. ఆ వివరాలు అందిగానే, ఏ రాష్ట్రానికి ఎంత కేటాయించాలో నిర్ణయమౌతుంది" అని శ్రీహాథీ తెలియ చేశారు.

జాతి ఐక్యతకు హిందీ ప్రధానం

శ్రీ కేస్కర్ వివరణ

బొంబాయి, జూలై 9: "దేశం నలుమూలలా నివసిస్తున్న ప్రజలు ఒకే భాష మాట్లాడితేనే కాని జాతి ఐక్యత సుసంఘటితం కాదు. ఈ ఐక్యతను సాధించటానికి హిందీభాష అతి ముఖ్యమైంది" అని భారత సమాచారశాఖా మంత్రి డాక్టర్ కేస్కర్ సాయంత్రం హిందీ విద్యాపీఠ స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: వివిధ రాష్ట్రాల మధ్య హిందీలోనే వ్యవహారాలు జరగాలని మనము ఇదివరకే నిర్ణయించుకున్నాము. కాని ఈ కార్యక్రమం కొనసాగటానికి ప్రజల సహకారం అవసరం."

"ప్రజల ప్రతిభ, సంస్కృతి జాతీయ భాషలలోనే సక్రమంగా వ్యక్తమవుతాయి. ఆంగ్లం వంటి జాతీయేతర భాషల ద్వారా వ్యక్తం కావు. ఉదాహరణగా మన మొక విషయాన్ని తీసుకోవచ్చు. కొన్ని దశాబ్దాలుగా మనం ఆంగ్లాన్ని వాడుతున్నాము. అయితే మనలో ఒక్కరైనా ఆంగ్లంలో చిరస్థాయిగా నిలిచే సాహిత్యాన్ని సృష్టించగలిగారా? లేదు. ఆఖరికి రవీంద్రుడు కూడా బెంగాలీభాష వల్లనే అంతర్జాతీయ ఖ్యాతి గడించాడు కాని ఆంగ్లంవల్ల కాదు."

"ఎన్నో సంవత్సరాలుగా ఆంగ్ల వినియోగానికి అలవాటుపడి ఒక్కసారిగా సర్వకార్యకలాపాలూ హిందీలోనే జరుపుకోవాలంటే సాధ్యపడదు. అయినప్పటికీ హిందీని జాతీయ భాషగా అంగీకరించితీరాలి. ఇందుకు కారణం సకలభాషలన్నింటికీ హిందీ పన్నిహితంగా ఉండటమే. ఇతర ప్రాంతాలవారు ఈ భాషను నేర్చుకోవటం బహుసులభం"

"బెంగాలీ, తమిళ సాహిత్యాలు హిందీ సాహిత్యంకంటే శ్రేష్ఠమైనవీ, ప్రాచీనమైనవీ కావచ్చును. అయినప్పటికీ దేశమేరూన్ని దృష్టిలో ఉంచుకొని హిందీభాష దేశమంతటా వ్యాపింపజేసేందుకు కృషి చెయ్యాలి."

ఈ సందర్భంలో ఒక విచిత్ర వాదన బయలుదేరింది. హిందీభాష అంతర్రాష్ట్ర భాషగా రూపొందితే ప్రాంతీయభాషలు దెబ్బతింటాయని యీ వాదన సారాంశం. నిజానికి ఇది సత్యదూరమైన వాదం హిందీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రాంతీయ భాషలు దానిలోని పదాలను ఉపయోగించుకొని క్రమంగా అభివృద్ధి చెందవచ్చును."

శవం ఊరేగింపుపై బందిపోట్లు దాడి

కాశీ, జూలై 9: శవాన్ని దహన సంస్కారాలకోసం ఊరేగింపుగా (కాశీలో గంగ ఒడ్డు) స్మశానానికి తీసుకొని వెడుతుండగా, అది ఫిలిఊరేగింపు అనే భ్రమతో, బందిపోట్లు దాడిచేసి రూ 500 దోచుకొని పోయారు.

ఈ ఊరేగింపు యివాళ జవహర్ పూరు నుంచి కాశీ వస్తుండగా త్రోవలో ఫూల్ పూర్ వద్ద జరిగింది. బందిపోటు దొంగలు సుమారు 12 మంది, కారు ముట్టడించేసి, రివాల్వరు గాలిలో ప్రేల్చారు. శవంవెంట వస్తున్న వారి వద్ద 500 దోచుకొని పోయారు.

ఇక్కడే వుంది...

ప్రతి వారికి చిన్న రేడియో

ప్రతివిక్కరు కొనగల రేడియోను అందించ గలిగి నందుకు ఫిలిప్స్ గర్వపడు తున్నది. ఈ ఫిలిప్స్ సూపర్ యం మోడల్ - 236 - ఉష్ణ ప్రదేశాల్లో కూడా బాగా పనిచేసేట్లు, పార్ట్ వేవ్ మీడియం వేవ్ రెండింటిలోను తయారు చేయబడిన చిన్న సెట్టు సూపర్ యం రేంజి క్రొత్త ప్రత్యేకతలు అన్నీ వున్నవి. అందమైన ఈ సెట్టును ఒక్కసారి మీరు చూడగానే కొనాలని కోరిక పుడుతుంది



ప్రత్యేకతలు:

✓ మీడియం, పార్ట్ వేవ్ రెండింటిలోను పనిచేయును
✓ దృఢమైన నిర్మాణం
✓ శక్తివంతమైన పనితనం
✓ తక్కువ బ్యాటరీ ఖర్చు

రు.175/- నికరం

(స్థానిక పన్నులు అదనం)

ఫిలిప్స్ వారి అధికారం పొందిన విక్రేతలందరు అమ్మకం తర్వాత సర్వీసు చేయగలరు.

PHILIPS ఫిలిప్స్ 236

డ్రై బ్యాటరీ లేదా ఏసి/డిసి మెయిన్‌లు

ఫిలిప్స్ వారి అధికారం పొందిన విక్రేతలవద్ద ఈ రేడియో ఎలా వుంటుందో వినండి; మీకు తప్పక నచ్చుతుంది.

PSPH192

ఉతుకుట సూక్ష్మపరచుకొనుము సులభముగా మరియు శీఘ్రముగా ఉతుకు కొనండి.

స్వస్తిక్ 777 బారు సబ్బు



స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి. బొంబాయి.

TEL.



SHILPI-SOM 277 B



L. 261-X94 TL



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras. 1. Editor S. Sambhu Prasad